ninadam.in

# నినాదం

తెలుగు దినపత్రిక

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, ఫిబ్రవరి 15, 2026 | సంపుటి - 22 | సంచిక 142 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు
మహా శివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు

- ఎడిటర్ నినాదం

## మత్స్యశాఖ సారు..
# భలేగుంది నీ తీరు !

- విధుల్లో చేరకుండానే వింత వ్యవహారం
- మంత్రి కార్యక్రమంలో అధికారిక డ్యూటీ
- టెండర్ నిబంధనలూ ఉల్లంఘన
- ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి..!



లైఫ్ జాకెట్లు లేకుండానే చెరువులోకి దిగిన వైనం,

చిత్రంలో అడిషనల్ డీఎఫ్ శ్రీనివాస్, డిడి వెల్ఫేర్ జిల్లా మత్స్య సొసైటీ చైర్మన్

**రాష్ట్ర మత్స్య శాఖలోని ఓ అధికారి తీరు పలువురిని విస్మయానికి గురిచేస్తోంది. అధికారికంగా రిపోర్టు చేయకుండానే డైరెక్టుగా విధులు మొదలెట్టి తనకు ఏ రూల్సూ వర్తించవని నిరూపించారు.వెరసి పలు నిబంధనల్ని సైతం ఉల్లంగించి సదరు శాఖకే ఈ సారు కొత్త రూల్సు పరిచయం చేసారు.**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 16 (నినాదం):**

నాగర్‌కర్నూల్ జిల్లాలో కొత్తగా బాధ్యతలు స్వీకరించిన సదరు ఈ అధికారిపై పలు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. బాధ్యతలు స్వీకరించకముందే మంత్రి నిర్వహించిన చేప పిల్లలు వదిలే కార్యక్రమంలో పాల్గొనడం చర్చనీయాంశమైంది. అదే రోజు సాయంత్రం అధికారికంగా అసిస్టెంట్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించడం విడ్డూరంగా మారింది. నిబంధనల ప్రకారం ఇది కరెక్టేనా అనే ప్రశ్నలు ప్రజలనుండి తలెత్తుతున్నాయి.

### ఈయనకు నో రూల్స్..!

ప్రభుత్వ నిబంధనల ప్రకారం బదిలీ అయిన అధికారి ముందుగా రిలీవ్ అయి, తరువాత కొత్త స్థలంలో బాధ్యతలు స్వీకరించాలి. కానీ ఈ ప్రక్రియ పూర్తికాకముందే అధికారిక కార్యక్రమంలో పాల్గొనడం, ఒకే కార్యక్రమానికి ఇద్దరు అధికారులు హాజరుకావడం పెద్ద ఎత్తున విమర్శలకు దారితీసింది. ఈయన ఈ తరహా వ్యవహారిక శైలి వెనుక గల మర్మమేంటనేది ఎవ్వరికీ బోధొడటంలేదు.

### సర్కారు ఖజానాకు గండి..

ఇక టెండర్ ప్రక్రియలో సైతం నిబంధనలు ఉల్లంఘించినట్లు ఆరోపణలు ఉన్నాయి. డిస్ట్రిక్ట్ పర్చేస్ కమిటీ అనుమతి లేకుండా ఈఎండీ రూ.5.40 లక్షలు టెండర్ గెలుచుకున్న సంస్థ ఖాతాకు కాకుండా టెండరుదారు వ్యక్తిగత ఖాతాలో జమ చేసినట్లు సమాచారం. ఈ విషయంపై సంబంధిత సంస్థ ప్రతినిధి ఉన్నతాధికారులకు ఫిర్యాదు సైతం చేసినట్లు తెలిసింది. నిబంధనల ప్రకారం సంస్థ ఖాతా ద్వారా లావాదేవీలు జరిగితే ప్రభుత్వానికి జీఎస్టీ ఆదాయం లభిస్తుంది. కానీ వ్యక్తిగత ఖాతాలో నగదు జమ చేయడం వల్ల ప్రభుత్వానికి ఆదాయ నష్టం జరిగే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.



డిసెంబర్12న సోమశిలలో మంత్రి జూపల్లి కార్యక్రమంలో మత్స్య శాఖాధికారి

### జీతం లేకుండా విధులు.. ఏమిటో దానికి బదులు?

ప్రభుత్వ ఉద్యోగి విధి నిర్వహణలో నిబంధనలు పాటించక పోవడం సీసీఏ (కోడ్ ఆఫ్ కండక్ట్) రూల్స్ ఉల్లంఘనగా పరిగణించవచ్చని అధికారులు పేర్కొంటున్నారు. కాగా సాధారణ బదిలీ ప్రక్రియలో కాకుండా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వచ్చిన ఈ అధికారి, గత రెండు నెలలుగా జీతం పొందకుండానే విధులు నిర్వహిస్తున్నారనే విషయం మరిన్ని అనుమానాలకు తావిస్తోంది.



## టిజెఎ కార్యాలయంలో సంబరాలు

**రాష్ట్ర అక్రిడిటేషన్ కమిటీలో తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్‌కు స్థానం కల్పించటంపై హర్షం**

**హైదరాబాద్,ఫిబ్రవరి14(నినాదం):**

రాష్ట్ర అక్రిడిటేషన్ కమిటీలో తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్‌కు ప్రప్రథమంగా స్థానం కల్పించినందుకుగాను శనివారం బుద్ధ భవన్‌లో గల అసోసియేషన్ రాష్ట్ర కార్యాలయంలో అసోసియేషన్ నాయకులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. అక్రిడిటేషన్ రాష్ట్ర కమిటీలో తమ అసోసియేషన్‌కు ప్రప్రథమంగా స్థానం కల్పించినందుకు యూనియన్ నాయకులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. వేడుకలలో భాగంగా అసోసియేషన్ వ్యవస్థాపకుడు గౌరవనీయులు ఉప్పల లక్ష్మణ్ సార్ కేక్ కట్ చేసి సంబరాలను ప్రారంభించారు.

▸▸తరువాయి2లో..

## కరీంనగర్ మేయర్ పీఠం బిజెపిదే

- కాంగ్రెస్, బీఆరఎస్ కుమ్మక్కు రాజకీయాలను తిప్పికొడుతాం
- మేయర్ పదవి కోసం కాంగ్రెస్, ఎంఐఎంతో జట్టు
- ప్రజాతీర్పును కాలరాసేలా కుట్రలు
- కేంద్రమంత్రి బండి సంజయ్

**హైదరాబాద్,ఫిబ్రవరి14(నినాదం):**

2



అధికార పార్టీ కాంగ్రెస్‌తో బీఆరఎస్, ఎంఐఎం అనైతిక పొత్తులు పెట్టుకొని భాజపాని మున్సిపల్ ఎన్నికల్లో ఓడించాలని చూసినా.. ప్రజలు మాత్రం తమని ఆశీర్వదించారని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన.. అత్యధిక స్థానాలు

## హంగ్ మున్సిపాలిటీలపై
# కాంగ్రెస్ నజర్



**తెలంగాణలో మారుతున్న సమీకరణాలు**

- కనీసం 20 కైవసం చేసుకునేలా కసరత్తు
- మంత్రులు, పార్టీ నేతలతో సీఎం రేవంత్ సమీక్ష
- ఆయారామ్ గయారామ్‌ల హడావిడి
- సీఎం రేవంత్‌తో భేటీ అయిన వడ్డేపట్టి కౌన్సిలర్లు

2 తరువాయి

**హైదరాబాద్,ఫిబ్రవరి14(నినాదం):**

జూబ్లీహిల్స్‌లోని సిఎం క్యాంపు కార్యాలయంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు.. తదుపరి కార్యాచరణపై చర్చించారని సమాచారం. ప్రధానంగా 38 హంగ్ మున్సిపాలిటీలపై చర్చ జరగనుంది. వీటిలో ఎక్కువ స్థానాలు కాంగ్రెస్ దక్కించుకునేలా మంత్రులకు సీఎం దిశా నిర్దేశం చేసినట్లుగా ప్రచారం సాగుతోంది. 20కిపైగా హంగ్ మున్సిపాలిటీలు 'హస్త'గతం అవుతాయని ఆ పార్టీ నాయకత్వం అంచనా వేస్తోంది.

*మున్సిపల్ ఎన్నికల ఫలితాల తరవాత సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. మరోవైపు ఛైర్మన్లు, వైఎస్ ఛైర్మన్ల ఎంన్నికపై అనుసరించాల్సిన వ్యూహంపై సిఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. ప్రధానంగా రాష్ట్రంలో హంగ్ ఏర్పడిన మున్సిపాలిటీల్లో స్వతంత్ర అభ్యర్థులే కీలకంగా మారనున్నారు. మ్యాజిక్ ఫిగర్ దాటని మున్సిపాలిటీలను హస్తగతం చేసుకునేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ కసరత్తు ముమ్మరం చేసింది.*

# రూ.3,32,205 కోట్లు

## ఆంధ్రప్రదేశ్ వార్షిక బ్జడెట్

- అభివృద్ధి, సంక్షేమం జోడెడ్లలా పరుగులు
- రూ. 3,32,205 కోట్లతో బడ్జెట్ ప్రతిపాదనలు
- రెవెన్యూ వ్యయం రూ. 2,56,143 కోట్లు
- మూలధన వ్యయం రూ. 53,915 కోట్లగా అంచనా
- రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.6,000 కోట్లు
- విద్యుత్ రంగానికి రూ.13,934 కోట్లు
- రోడ్లు, పోర్టు, ఎయిర్‌పోర్టులకు రూ.13,546 కోట్లు
- ఎన్టీఆర్ వైద్య సేవకు రూ.4,000 కోట్లు
- జల్ జీవన్‌కు రూ.4,000 కోట్లు
- మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు రూ.9,906 కోట్లు
- అన్నదాత సుఖీభవకు రూ.6,600 కోట్లు
- పోలవరం రూ.6,105 కోట్లు కేటాయింపు
- బడ్జెట్ ప్రవేశ పెట్టిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

**అమరావతి, నినాదం:**

2026`27కు సంబంధించిన వార్షిక బ్జడెట్‌ను ప్రవేశపెట్టారు. రూ.3,32,205 కోట్లతో బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నట్లు ఏపీ అసెంబ్లీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చెప్పారు. తమ దృష్టిలో బడ్జెట్ అంటే కేవలం పద్దుల ప్రకటన కాదని.. రాష్ట్రాభివృద్ధిప్రజా సంక్షేమాన్ని జోడెడ్ల బండిలా పరుగులు పెట్టించాలనే సంకల్పం లాంటిదని మంత్రి పయ్యావుల పేర్కొన్నారు. వరుసగా మూడో సారి ఆయన బడ్జెట్‌ని ప్రవేశ పెట్టారు.

6 వివరాలు



## అత్తాపూర్‌లో అడ్వకేట్ దారుణ హత్య

- కిరాతకంగా హత్య చేసిన బావమరుదులు



**హైదరాబాద్,ఫిబ్రవరి14(నినాదం):**

నగరంలోని అత్తాపూర్‌లో అడ్వకేట్ మహమ్మద్ ఖదీర్ దారుణ హత్యకు గురయ్యారు. సులేమాన్ నగర్‌లోని తన సొంత ఆఫీసులో అడ్వకేట్‌పై కత్తులతో దాడి చేశారు. ఖదీర్‌ను మొదటి భార్య తమ్ముళ్లు అతి కిరాతకంగా చంపేశారు. పలుమార్లు కత్తితో పొడవడంతో తీవ్రంగా గాయపడిన ఖదీర్.. సంఘటనా స్థలంలోనే మృతి చెందారు.

2



## అస్సాంలో అండర్ వాటర్ రివర్ టన్నెల్ నిర్మాణం

- రూ.1,60,504 కోట్ల విలువైన పనులకు కేబినేట్ ఆమోదం
- ఢిల్లీ`అంబాల మధ్య మూడు, నాలుగో రైల్వే లైన్ ఏర్పాటు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి14(నినాదం):**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన శనివారం జరగిన కేంద్ర సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ భేటీకి కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, అశ్విని వైష్ణవ్ తదితరులు హాజరయ్యారు. ప్రధానంగా ప్రధానమంత్రి కార్యాలయం పేరును 'సేవతీర్థ'గా మార్చాలని నిర్ణయం తీసుకున్నారు. అలాగే రూ.1,60,504 కోట్ల విలువైన పనులను చేపట్టాలని కేంద్ర సర్కార్ నిర్ణయించింది. అస్సాంలో అండర్ వాటర్ రివర్ టన్నెల్ నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది.

2



## రైతుల సంఘాల పేరుతో రాహుల్ భేటీ కృత్రిమం

**రంగస్థలం నిర్వహించాలంటూ కేంద్రమంత్రి విమర్శలు**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి14(నినాదం):**

లోక్‌సభ ఆవరణలో రైతు సంఘాల నేతలతో శుక్రవారం కాంగ్రెస్ అగ్ర నేత, ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ సమావేశమైన సంగతి తెలిసిందే. పార్లమెంట్ భవన సముదాయంలో జరిగిన ఈ భేటీలో భారత్`అమెరికా వాణిజ్య ఒప్పందం, రైతులు, రైతు కూలీల జీవనోపాధిని కాపాడడంపై చర్చ జరిగింది. ఈ నేపథ్యంలో రైతులతో రాహుల్ భేటీ.. నకిలీ సమావేశం అంటూ బీజేపీ నేతలు విమర్శించారు.

2

## రైతుభరోసా విడుదలకు రంగం సిద్ధం



**హైదరాబాద్,ఫిబ్రవరి14(నినాదం):**

తెలంగాణ ప్రభుత్వం త్వరలోనే రైతులకు శుభవార్త చెప్పనుంది. మున్సిపల్ ఎన్నికల పక్రియ ముగిసిన వెంటనే రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయాలని నిర్ణయించింది. యాసంగి సీజన్‌కు సంబంధించి.. రైతు భరోసా నిధుల విడుదలకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఎకరానికి రూ.6,000 చొప్పున అర్హులైన రైతులకు ఈ సాయాన్ని అందించనున్నారు. ఇందుకు ఫిబ్రవరి 17 తేదీని ముహూర్తంగా నిర్ణయం చేసినట్లు తెలుస్తోంది. రైతు భరోసా నిధుల విడుదలతో పాటు స్థానిక ఎన్నికలకు సంబంధించిన అంశాలపై సిఎం రేవతం చర్చించే అవకాశం ఉంది. అలాగే జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణకు కూడా ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. మున్సిపల్ ఎన్నికల విజయం తర్వాత కాంగ్రెస్ పార్టీ మరింత బలంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పాల్గొనేందుకు ప్రణాళికలు రచిస్తోంది.






# హంగ్ మున్సిపాలిటీలపై కాంగ్రెస్ నజర్

**మొదటిపేజీ తరువాయి**

ఈ సమావేశానికి పలువురు సీనియర్ నేతలూ హాజరయ్యారు. ఇకపోతే తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం ఎన్నికల్లో గెలిచిన పలువురు స్వతంత్ర అభ్యర్థులు తమకు నచ్చిన పార్టీల్లో చేరుతున్నారు. ఇంద్రేశం మున్సిపాలిటీ 2వ వార్డు కౌన్సిలర్ లావణ్య, ఇస్నాపూర్ 10వ వార్డు కౌన్సిలర్ రాహుల్‌రెడ్డి బీఆరఎస్‌లో చేరారు. మరోవైపు నారాయణపేట పదో వార్డు స్వతంత్ర కౌన్సిలర్ జయశ్రీ భాజపాలో చేరారు. హైదరాబాద్‌లో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు సమక్షంలో కాషాయం కండువా కప్పుకొన్నారు. నారాయణపేటలో మొత్తం 24 స్థానాలకు భాజపా 11 స్థానాలు గెలుచుకుంది. స్వతంత్ర అభ్యర్థి చేరికతో భాజపా సభ్యుల సంఖ్య 12కి చేరింది. దీంతో నారాయణపేట మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎన్నికలో ఎక్స్ అఫిషియో ఓటు కీలకం కానుంది. ఇప్పటికే బెల్లంపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్‌కు చెందిన ఇద్దరు, భాజపాకు చెందిన ఒక కౌన్సిలర్ కేటీఆర్ సమక్షంలో బీఆరఎస్‌లో చేరారు. అక్కడ మొత్తం 34 స్థానాలు ఉండగా.. కాంగ్రెస్‌కు 14, బీఆరఎస్‌కు 14, స్వతంత్రులకు 5, భాజపాకు 1 స్థానం దక్కాయి. దీంతో ఆ పార్టీ బలం 17కు చేరింది. ఈ నెల 16న ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక నిర్వహించనున్నారు. మరోవైపు జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఫార్వర్డ్ బ్లాక్‌కు చెందిన 8 మంది కౌన్సిలర్లు హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. వడ్డేపల్లి శ్రీనివాస్ నేతృత్వంలో కౌన్సిలర్లు కుర్వ పావని, శారద, మంజుల, యుగేందర్‌రెడ్డి, దేవమ్మ, విజయ్‌భాస్కర్, జయశ్రీ, తిమ్మప్ప నగరానికి చేరుకొని సీఎంతో భేటీ అయ్యారు. అనంతరం మీడియాతో కౌన్సిలర్లు మాట్లాడుతూ.. తాము కాంగ్రెస్ పార్టీలో చేరట్లేదని స్పష్టం చేశారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసమే సీఎంను కలిసినట్లు చెప్పారు. తెలంగాణ జాగతి పార్వర్డ్ బ్లాక్ ద్వారా పోటీ చేసింది. అయితే అభివ□ద్ధికి సహకరిస్తామని సీఎం హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.



## అత్తాపూర్‌లో అడ్వకేట్ దారుణ హత్య

దాడి జరిగిన వెంటనే నిందితులు పరారయ్యారు. అడ్వకేట్ ఖదీర్‌కు రెండు పెళ్లిళ్లు జరిగాయి. రెండో పెళ్లి చేసుకోవడంతో.. ఖదీర్ మొదటి భార్య ఇంటికి రావడం మానేశాడు. ఈ కోపంతో బావ ఖదీర్‌పై.. ఇద్దరు బామ్మర్దులు ఈ దారుణానికి పాల్పడ్డారు. ఖదీర్ ఆఫీస్‌లో ఉన్న సమయంలో అక్కడకు వచ్చిన వారు.. మొదట రాడ్‌తో దాడి చేశారు. తలపై బలంగా కొట్టడంతో మహమ్మద్ ఖదీర్ కుప్పకూలిపోయాడు. ఆపై కత్తులతో ఆరుసార్లు పొడిచారు. దీంతో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న అత్తాపూర్ పోలీసులు.. తక్షణమే ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. క్లూస్ టీమ్ ఆధారాల సేకరిస్తోంది. ఘటనాస్థలంలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నారు. అడ్వకేట్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. నిందితుల కోసం విస్తృతంగా గాలిస్తున్నారు.

## అస్సాంలో అండర్ వాటర్ రివర్ టన్నెల్ నిర్మాణం

రోహుపూర్`నుమాలిఘర్ మధ్య అండర్ వాటర్ రోడ్డు టన్నెల్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదించింది. 34 కిలో మీటర్ల మేర అండర్ వాటర్ టన్నెల్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. ఈ టన్నెల్ నిర్మాణంతో 250 కిలో మీటర్ల దూరం తగ్గనుంది. ఈ టన్నెల్ నిర్మాణం ద్వారా 6 గంటల సమయం పట్టే గమ్యస్థానాన్ని కేవలం 20 నిమిషాల్లోనే చేరుకునే అవకాశం ఉంది. బ్రహ్మపుత్ర నది కింద రైల్వేలైన్, నేషనల్ హైవే కోసం టన్నెల్‌ని నిర్మించనుంది. అలాగే కసారా`మన్మాడ్ మూడు, నాలుగో రైల్వేలైన్ ప్రాజెక్టుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఢిల్లీ` అంబాల మధ్య మూడు, నాలుగో రైల్వే లైన్ ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. బళ్లారి`హోస్పేట మధ్య రూ.2,372 కోట్లతో 3, 4 రైల్వేలైన్ల ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదించింది. గూడె బెల్లూరు నుంచి మహబూబ్‌నగర్ సెక్షన్ మధ్య రూ.3,175 కోట్ల ఖర్చుతో నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణానికి ఆమోదం తెలిపింది. మహబూబ్‌నగర్ , నారాయణపేట, రాయచూర్, దేవరకద్ర, హైదరాబాద్‌కు ఈ కనెక్టివిటీ ఉంది. హైదరాబాద్`పనాజీ కారిడార్‌లో భాగంగా కొత్త నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం చేపట్టనుంది. 80 కిలోవి□టర్ల రోడ్డు నిర్మాణానికి రూ.3175 కోట్ల ఖర్చు చేయనుంది. దమాసియా` బిటాడ నర్సాపూర్ మలోత సెక్షన్ మధ్య నాలుగు లైన్ల నిర్మాణానికి రూ.4,584 కోట్లను ఖర్చు చేయనుంది. గోతి` త్రిమ్బక్ ` పాల్గర్ సెక్షన్ అబ్రిడేషన్ కోసం రూ.3320 కోట్లని కేంద్ర ప్రభుత్వం ఖర్చు చేయనుంది.

## రైతుల సంఘాల పేరుతో రాహుల్ భేటీ కృత్రిమం

రాహుల్ నిర్వహించిన మీటింగ్ క్రుంత్రిమమైనది, అలానే ఆధారం లేనిదంటూ బీజేపీ నేతలు మండిపడుతున్నారు. శనివారం 'ఎక్స' వేదికగా కేంద్ర మంత్రి పియూష్ గోయల్ వీడియోను రిలీజ్ చేశారు. 'రాహుల్ గాంధీ మరోసారి రంగస్థలం నిర్వహించాడు. ఆయన నిర్వహించిన సమావేశం అత్యంత కృత్రిమమైనదిగా ఉంది. అలాగే దీని ద్వారా నకిలీ కథనాన్ని బయటపెట్టారు. ఈ సమావేశంలో కొందరు కాంగ్రెస్ నేతలు రైతులుగా నటించారు. వారితో రాహుల్ గాంధీ నకిలీ సంభాషణ నిర్వహించారు. రైతుల ప్రయోజనాలను ప్రధాని మోదీ పూర్తిగా రక్షించినా కూడా.. అమాయకపు రైతులను తప్పు దోవ పట్టించేందుకు రాహుల్ గాంధీ, ఆయన స్నేహితులు ఇలాంటి నకిలీ సమావేశాలు నిర్వహిస్తున్నారు. వీరి నిజ స్వరూపాన్ని బయటపెడతాను' అని గోయల్ పేర్కొన్నారు. వాణిజ్య ఒప్పందంపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు అబద్ధాలని, నిజమైన రైతులను ఆందోళనకు గురి చేస్తుందని బీజేపీ నేతలు మండిపడుతున్నారు. శుక్రవారం రాహుల్‌తో జరిగిన సమావేశంలో అమెరికాతో జరిగిన వాణిజ్య ఒప్పందాన్ని రైతు సంఘాల నేతలు వ్యతిరేకించారు. మొక్కజొన్న, సోయాబీన్, పత్తి, పండ్లు, పప్పు ధాన్యాల రైతుల బతుకుదెరువు.. ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయం వ్యక్తమైంది. ఈ ఒప్పందంతో దేశంలోకి వ్యవసాయ దిగుమతులకు తలుపులు తెరుచుకుంటాయని.. ఇతర పంటలు కూడా భారత్‌లోకి ప్రవేశిస్తాయని రాహుల్ వారికి చెప్పారని కాంగ్రెస్ ఓ ప్రకటనలో వెల్లడించింది.

## టిజెఏ కార్యాలయంలో సంబరాలు

రాష్ట్ర జర్నలిస్ట్ అక్రిడిటేషన్ కమిటీలో అసోసియేషన్‌కు స్థానం సంపాదించేలా కృషి చేసిన గౌరిసాబ్, ఖలీల్ అహ్మద్ తదితర పెద్దలకు కేక్ తినిపించి అభినందనలు తెలిపారు. వారి నిరంతర శ్రమ, సంఘబలం ఫలితంగానే ఈ గౌరవం లభించిందని ఆయన వారి కృషిని ఎంతగానో కొనియాడారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, సభ్యులు అసోసియేషన్‌లో భాగస్వాములమై ఉండటం తమకు గర్వకారణమని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో లభించిన ఈ గుర్తింపు జర్నలిస్టుల హక్కుల సాధనలో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.



## ఆస్పత్రి నుంచి మహిళ అదృశ్యం

**కుటుంబ సభ్యుల తీవ్ర ఆందోళన**

హైదరాబాద్ : హైదరాబాద్ బాచుపల్లిలోని ఓ □ప్రైవేటు ఆస్పత్రి నుంచి మహిళ అదృశ్యమైన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. వికారాబాద్ జిల్లా యాలాల మండలం, కిష్టాపూర్ గ్రామానికి చెందిన పల్లె అనంతమ్మ (56) గత వారం రోజుల క్రితం ఈ హాస్పిటల్ నుంచి కనిపించకుండా పోయింది. ఇప్పటి వరకు ఆమె ఆచూకీ లభించలేదు. జనవరి 29న కిష్టాపూర్ గ్రామంలో హాస్పిటల్ సిబ్బంది వైద్య శిబిరం నిర్వహించారు. ఉచిత చికిత్స పేరుతో జనవరి 30న కంటి ఆపరేషన్ కోసం గ్రామస్తులను బస్సులో బాచుపల్లి హాస్పిటల్‌కు తరలించారు. కిష్టాపూర్ నుంచి 10 నుండి 15 మంది వెళ్లగా.. అంతా తిరిగి వచ్చారు. కానీ అనంతమ్మ మాత్రం తిరిగి రాలేదు. హాస్పిటల్ సీసీటీవీ ఫుటేజ్ పరిశీలనలో ఈ నెల 5వ తేదీన అనంతమ్మ హాస్పిటల్ నుంచి బయటకు వెళ్లినట్లు తెలిసింది. హాస్పిటల్ నిర్లక్ష్యం వల్లే.. ఆమె బయటకు వెళ్లి అద□శ్యమైనట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై బాచుపల్లి పోలీస్ స్టేషన్‌లో కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. అయితే వారం రోజులు గడిచినా ఆమె ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 'మా అమ్మ మాకు కావాలి' అంటూ హాస్పిటల్ ముందు కుటుంబ సభ్యులు ధర్నాకు దిగారు. 'మా అమ్మను ఎలా తీసుకొచ్చారో అలాగే అప్పగించాలి' అని అనంతమ్మ కొడుకు డిమాండ్ చేస్తున్నాడు. మహిళ ఆచూకీ లభించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని కుటుంబ సభ్యులు హెచ్చరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేట్టారు.

## వ్యవసాయంతోనే ఆర్థికరంగం బలోపేతం

**దేశ వ్యవసాయ రంగంలో ఏపి వాటా 10 శాతం**

**వ్యవసాయ రంగం వృద్ధి రేటు 7.83 శాతం సాధింపు**

**పీఎం కిసాన్ పథకం కింద రూ.6,600 కోట్లు**

**వ్యవసయా బడ్జెట్ ప్రవేశ పెట్టిన అచ్చన్నాయుడు**

అమరావతి : 2026`27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వ్యవసాయ బడ్జెట్‌ను మంత్రి అచ్చెన్నాయుడు ఏపీ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. వ్యవసాయం లాభసాటిగా మారితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందని, దాని ద్వారానే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని వివరించారు. రైతులను రాజులుగా చేయడమే లక్ష్యంగా 'రైతన్న మీ కోసం' కార్యక్రమాన్ని ప్రవేశపెట్టామని అచ్చెన్నాయుడు తెలిపారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రి టెక్నాలజీ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభంగా వ్యవసాయ రంగాన్ని గుర్తించామన్నారు. యువత వ్యవసాయం వైపు మళ్లాలంటే రంగం లాభదాయకంగా మారాలని మంత్రి చెప్పుకొచ్చారు. అధిక పోషక విలువలు ఉండే పంటల సాగుతో రైతులకు మెరుగైన ఆదాయం కల్పిస్తామని చెప్పారు. దేశ వ్యవసాయ రంగంలో ఆంధ్రప్రదేశ్ వాటా 10 శాతం ఉందని, 11 పంటలను గ్రోత్ ఇంజిన్లుగా గుర్తించామని వెల్లడించారు. వ్యవసాయ రంగం వ□ద్ధి రేటు 7.83 శాతం సాధించిందని తెలిపారు. పంటలను కాపాడేందుకు రైతులకు అన్ని విధాలుగా సాయం అందిస్తామని తెలిపారు. సాగునీటి సౌకర్యాల కల్పనకు బిందు సేద్యంపై ప్రత్యేక ద□ష్టి సారిస్తున్నామన్నారు మంత్రి. ప్రభుత్వం రైతులకు వివిధ రూపాల్లో సాయం అందిస్తోందని వివరించారు. 24 గంటల్లో 9 వేల కోట్ల రూపాయలకు పైగా రైతుల ఖాతాల్లో జమ చేశామని చెప్పారు. పీఎం కిసాన్ పథకం కింద రూ.6,309 కోట్లు చెల్లించామన్నారు. 2026`27లో దానిని రూ.6,600 కోట్లకు పెంచామని చెప్పారు. ధాన్యం సేకరణ బకాయిలుగా రూ.1,674 కోట్లు చెల్లించామని తెలిపారు. భూసార పరీక్షల ద్వారా 6 లక్షల భూసార పరీక్ష పత్రాలు అందజేశామని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంతో 18 లక్షల మంది రైతులకు విస్తరణ సేవలు అందించామని పేర్కొన్నారు. పెట్టుబడి రాయితీ కింద రూ.310 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. యాంత్రీకరణలో 50 శాతం రాయితీతో రూ.136 కోట్లు కేటాయించామని వివరించారు. 80 శాతం రాయితీతో రూ.90.4 కోట్లతో.. 1,130 డ్రోన్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. గతేడాది రూ.182 కోట్ల రాయితీతో విత్తనాల సరఫరా చేశామని మంత్రి పేర్కొన్నారు.

## రాయలసీమ ముఖచిత్రం మార్చింది మేమే

సీమ హార్టికల్చర్ హబ్‌కు 30వేల కోట్లు కేటాయింపు

అమరావతి గ్రీన్ ఫీల్డ్ సిటీగా డెవలప్

మీడియాతో చంద్రబాబు వెల్లడి

అమరావతి : రాయలసీమ ముఖచిత్రం మార్చింది తామేనని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు చెప్పారు. రాయలసీమ హార్టికల్చర్ హబ్‌కు 30వేల కోట్లు కేటాయించడం పట్ల ఎమ్మెల్యేలంతా సంతోషంగా ఉన్నారని సీఎం అన్నారు. సీఎం చంద్రబాబు అసెంబ్లీ లాబీలో మీడియాతో మాటామంతీ జరిపారు. ఈ సందర్భంగా అమరావతి అభివ□ద్ధిపైనా, ప్రకాశం, రాయలసీమ అభివృద్ధి మీద కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రం ఇంకా వైసీపీ పాలనలో వచ్చిన విధ్వంసం నుంచి పూర్తిగా కోలుకోవడానికి సమయం పడుతుందన్న చంద్రబాబు.. ప్రస్తుత బడ్జెట్ మెరుగైనది అయినప్పటికీ సమస్యలు ఎన్నో ఉన్నాయని అన్నారు. అమరావతి విషయంలో చంద్రబాబు మాట్లాడుతూ, రెండు, మూడేళ్లలో అమరావతికి ఒక రూపు వస్తుందని, రాజధానిని జాతీయ రహదారులకు అనుసంధానిస్తున్నామని చెప్పారు. దీంతో రాకపోకలు పెరిగి ఆదాయం వస్తుందని వివరించారు. రాజధాని అమరావతికి పశ్చిమ బైపాస్ వల్ల యాక్సెస్ పెరిగిందని, ఇన్నర్ రింగ్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్‌లతో మరింత యాక్సెస్ మెరుగుపడుతుందని సీఎం పేర్కొన్నారు. 'ఇది అమరావతిని ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ఉంటుంది. ఇది కేవలం రాజధాని నగర అభివ□ద్ధి మాత్రమే కాదు, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కీలకం'. అని చంద్రబాబు చెప్పారు. కూటమి ప్రభుత్వం అమరావతిని గ్రీన్‌ఫీల్డ్ సిటీగా తీర్చిదిద్దుతోందని సీఎం తెలిపారు. ఇటీవల క్వాంటం వ్యాలీ భవనాలకు శంకుస్థాపన చేసి, అమరావతిని క్వాంటం టెక్నాలజీ హబ్‌గా మార్చాలనే లక్ష్యం ప్రకటించామని.. ఇది హైదరాబాద్ ఐటీ రివల్యూషన్‌తో పోల్చదగిన మరో విప్లవం అవుతుందని ఆయన అన్నారు. ప్రపంచంలో టాప్`3 క్వాంటం వ్యాలీల్లో అమరావతి ఒకటిగా నిలవాలనేది మన దీర్ఘకాలిక ద□ష్టి అని చంద్రబాబు తెలిపారు. అదే సమయంలో, రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మార్చడంపై సీఎం సంతోషం వ్యక్తం చేశారు. ఒకప్పుడు పశువులకు నీరు కూడా దొరకని రాయలసీమలో ఇప్పుడు దేశంలోనే ఉత్తమ పండ్లు ముఖ్యంగా దానిమ్మ పండుతున్నాయని, అప్పుడు తెచ్చిన హంద్రీ`నీవా ప్రాజెక్టు ఫలితాలు ఇప్పుడు కనిపిస్తున్నాయని చెప్పారు. రాయలసీమ, ప్రకాశం, మార్కాపురం ప్రాంతాలను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు.. 500 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తి లక్ష్యంతో ప్రణాళికలు రూపొందిస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు. వచ్చే 2`3 ఏళ్లలో మరింత మెరుగైన బ్జడెట్ ప్రవేశపెడతామని, రాష్ట్రం పూర్తిగా గాడిలో పడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. వ్యవసాయం, సేవా రంగాల నుంచి ఆదాయం పెరగాలని, ఒంగోలు పాలు, అనంతపురం పండ్లకు మంచి డిమాండ్ ఉందని చంద్రబాబు అన్నారు.


### శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్స్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**డిమాండ్ నోటీసు**

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది)** నుండి రుణగ్రహీతలు/హామీదారులు పొందిన రుణ సహాయము పొందియున్నారు. మేము తెలియజేయడమేమనగా రుణ సహాయము పొందినప్పటికీ రుణము యొక్క అసలు మరియు వడ్డీ చెల్లించవలసిన తేదీల ప్రకారం చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్ధక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ **SARFAESI యాక్ట్, 2002లోని** సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/ హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు. సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | ఎన్‌పిఎ తేది: 07.01.2022 | డిమాండ్ నోటీసు తేది: 16.01.2026 |
|---|---|---|
| (1) కొయ్యగూరి శివ కుమార్ @అలియాస్ శివ కుమార్ కోయగూర, తండ్రి కొయ్యగూరి సుక్కయ్య @అలియాస్ చుక్కయ్య కోయగూర, వయస్సు: 39 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇంటి నెం. 1-29, చౌటుప్పల్, పంతంగి, యాదాద్రి-భువనగిరి-508252, బి/ఓ. "శివ కుమార్ పౌల్ట్రీ ఫామ్ & శివ శంకర్ కిరాణం అండ్ జనరల్ స్టోర్స్" యొక్క యజమాని, నెం. ఎస్ నెం. 179 & 180 లేదా 113, పంతంగి, చౌటుప్పల్, నల్గొండ-508252, 9948818549, 9848546598, 7569675674. (2) కొయ్యగూరి రేణుక, భర్త కొయ్యగూరి శివ కుమార్, వయస్సు: 35 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: ఇంటి నెం. 1-29, చౌటుప్పల్, పంతంగి, నల్గొండ-508252, 9948818549, 7569718545. (3) కోయగూరి రమణ, భర్త కె శివకుమార్, వయస్సు: 39 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: ఇంటి నెం. 1-29, సైదాబాద్ రోడ్డు, పతంగి, చౌటుప్పల్, నల్గొండ-508252, 9948818549, 8464960321. (4) సిలివేరు వెంకటేష్ @అలియాస్ సిలివూరు వెంకటేశం, తండ్రి సిలివేరు అంజయ్య, వయస్సు: 41 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇంటి నెం. 7-32/1/36, 3వ అంతస్తు, జ్యోతి నగర్, బోడుప్పల్, రంగారెడ్డి-500092, బి/ఓ. "రమణా రెడ్డి పౌల్ట్రీ ఫామ్" యొక్క యజమాని, నెం. 1-17, వీరవెల్లి, యాదాద్రి భువనగిరి-508116, 7660849941 ....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారులు/చట్టబద్ధవారసులు | రావలసిన బకాయి మొత్తం రూ. 29,29,567/- | రుణము మొత్తం రూ. 10,00,000/- |

**VANASTF2102230002 - స్థిరాస్తి యొక్క వివరణ:** పతంగి గ్రామపంచాయతీ క్రింద యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ రెవెన్యూ మం॥, పతంగి గ్రా॥ మరియు గ్రామపంచాయతీ వద్ద సర్వే నెం. 10/2లో 484 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 404.62 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాటు యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** అమ్మకందారు భూమి, **పడమర:** 12' వెడల్పు సిసి రోడ్డు, **ఉత్తరం:** వడ్డేపల్లి వెంకటేష్ ఇల్లు, **దక్షిణం:** పతంగి నుండి సైదాబాద్ రోడ్డు.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును. **సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం, లీజు లేదా ఇతరత్రా ద్వారా బదిలీ చేయుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.**

తేది: 13.02.2026 | అధీకృత అధికారి
ప్రదేశం: యాదాద్రి-భువనగిరి & రంగారెడ్డి | శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



### శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్స్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**డిమాండ్ నోటీసు**

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది)** నుండి రుణగ్రహీతలు/హామీదారులు పొందిన రుణ సహాయము పొందియున్నారు. మేము తెలియజేయడమేమనగా రుణ సహాయము పొందినప్పటికీ రుణము యొక్క అసలు మరియు వడ్డీ చెల్లించవలసిన తేదీల ప్రకారం చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్ధక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత వ్యక్తులకు దిగువ తెలిపిన తేదీలతో డిమాండ్ నోటీసు జారీ చేస్తూ **SARFAESI యాక్ట్, 2002లోని** సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/ హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము, వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో సహా క్రింద తెలియజేయసిన విధంగా చెల్లించవలసిందిగా కోరియున్నారు. సదరు నోటీసు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారుల పేరు | ఎన్‌పిఎ తేది: 31.10.2019 | డిమాండ్ నోటీసు తేది: 12.01.2026 |
|---|---|---|
| (1) శ్రీనివాస్ చిక్కా, తండ్రి నర్సింహా చిక్కా, వయస్సు: 59 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇంటి నెం. 1-45, బిసి కాలనీ, మేడిపల్లి గ్రామం, బొమ్మలరామ మండలం, యాదరి-భువనగిరి జిల్లా-508166, బి/ఓ."ఎం ఎస్ బ్రదర్స్" పైన తెలిపిన నివాస చిరునామావలె, 9912749894. (2) సరిత చిక్కా, భర్త శ్రీనివాస్ చిక్కా, తండ్రి మంత్రి నర్సింహ్మా, వయస్సు: 51 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం ఇంటి నెం. 1-45 (లేదా) 1-1-45, మేడిపల్లి గ్రామం, బొమ్మలరామ మండలం, యాదరి-భువనగిరి జిల్లా-508116, 9010751974, 9912749894. (3) పరశురాం చింతకుంట్ల @అలియాస్ పరశురాం చింత, తండ్రి రామచంద్రయ్య చింతకుంట్ల @అలియాస్ రామచంద్రు చింతకుంట్ల, వయస్సు: 33 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇంటి నెం. 9-51/1, హనుమాన్ నగర్, సన్నీ బేకరీ దగ్గర, బోడుప్పల్, రంగారెడ్డి జిల్లా-500092, బి/ఓ. "ట్రాన్స్‌పోర్ట్ బిజినెస్" యొక్క యజమాని, 9502328460 ....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారులు/చట్టబద్ధవారసులు | రావలసిన బకాయి మొత్తం రూ. 35,46,516/- | రుణము మొత్తం రూ. 10,00,000/- |

**BHONGTF1809290012 - స్థిరాస్తి యొక్క వివరణ:** ఎస్ఆర్ఓ భువనగిరి, యాదాద్రి భువనగిరి జిల్లా, బొమ్మల్ రామారాం మం॥, మేడిపల్లి గ్రా॥ వద్ద సర్వే నెం. 313/ఆర్‌యు/1/1/2లో 363 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 303.62 చ॥మీ॥ల విస్తీర్ణములో గల ఆర్‌సిసి రూఫ్ ఏరియా 778.50 చ॥అ॥లతో ఒక హాల్, రెండు బెడ్ రూములు, కిచెన్ మరియు పూజ గది మరియు ఖాళీ యార్డు కలిగి ఉన్న ఇంటి నెం. 1-45/1 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** 40' అడుగుల వెడల్పు రోడ్డు, **పడమర:** ఎండి. జహంగీర్ ఇల్లు, **ఉత్తరం:** చిక్కా రమేష్ ఇల్లు, **దక్షిణం:** డి. పెంటమ్మ మరియు దుర్గపతి ఇల్లు.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్య వడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను నోటీసు ద్వారా కోరడమైనది. విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.
**సదరు చట్టములోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం, లీజు లేదా ఇతరత్రా ద్వారా బదిలీ చేయుట నుండి రుణగ్రహీతలను నిషేధించడమైనది.**

తేది: 13.02.2026 | అధీకృత అధికారి
ప్రదేశం: యాదాద్రి-భువనగిరి & రంగారెడ్డి | శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



### శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై- 600032. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవెల్-2), బిల్డింగ్ నెం. క్యూ2, అరుమ్ Q parc, Gen 4/1, TTC, థానె బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**డిమాండ్ నోటీసు**

ఈ క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమైనారు, అనంతరం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చినారు)** నుండి ఆర్థిక సహాయమును వినియోగించుకున్నారు. మేము తెలియజేయునది ఏమనగా సదరు రుణగ్రహీతలు/హామీదారులు పొందిన రుణ సహాయముపై అసలు మరియు వడ్డీ మొత్తములను గడువు తేదీలోగా తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సూచనలు/మార్గదర్శకాల ప్రకారం నిరర్ధక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి** సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత తేదీతో డిమాండ్ నోటీస్ జారీ చేస్తూ SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, చార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో క్రింద తెలిపినట్లు చెల్లించవలసిందిగా కోరడమైనది. సదరు నోటీసులు వారి ఆఖరిగా తెలిసిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/ హామీదారుల పేరు | ఎన్‌పిఎ తేది 31.01.2017 | డిమాండ్ నోటీసు తేది 14.02.2026 |
|---|---|---|
| (1) శ్రీనివాస్ కనుకుర్తి అలియాస్ కనుకుర్తి శ్రీనివాస్ అలియాస్ కె. శ్రీనివాసే అలియాస్ శ్రీనివాసులు, తండ్రి బాలరాజు కనుకుర్తి, వయస్సు:47 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: చిరునామా-1: ఇంటి నం. 5-32, మాల్ మార్కెట్, యాచారం, నల్గొండ ఎక్స్ రోడ్ దగ్గర, రంగా రెడ్డి-508250, చిరునామా-2: మస్జిద్ వీధి, వెంకటేశ్వర నగర్, గొడకొండ్ల, చింతపల్లి, నల్గొండ-508250, చిరునామా-3: ఇంటి నం. 10-142/2, వి.టి. నగర్, మాల్, గొడకొండ్ల, నల్గొండ-508250, బి/ఓ: "శ్రీనివాల పుట్‌వేర్" ప్రొప్రైటర్, పై చిరునామా, సెల్:9963052409 | బకాయి మొత్తం రూ.2330600/- | రుణం మొత్తం రూ. 5,00,000/- |

(2) బాలరాజు కనుకుర్తి అలియాస్ కె. బాలరాజు, తండ్రి కె. షాపయ్య లేదా షర్పయ్య అలియాస్ కనుకుర్తి శర్పయ్య, వయస్సు:72 సంవత్సరాలు, నివాసం: ఇంటి నం. 5-32, మాల్ మార్కెట్, యాచారం, నల్లవల్లి, రంగా రెడ్డి-508250, సెల్: 8186864201.
(3). తిప్పర్తి యాదగిరి అలియాస్ తిప్పర్తి యాదగిరి, తండ్రి చంద్రయ్య తిప్పర్తి అలియాస్ చంద్రయ్య తిప్పర్తి, వయస్సు: 45 సంవత్సరాలు, వృత్తి: ప్రభుత్వ ఉద్యోగి, ఇంటి నం. 1-54, చౌదరపల్లి, యాచారం, పోడామి స్కూల్ దగ్గర, రంగారెడ్డి-500070. కార్యాలయం: టీఎస్ఆర్‌టిసి బస్ కండక్టర్, కాచిగూడ బస్ డిపో, కాచిగూడ, హైదరాబాద్-500027, సెల్: 9032332740.
(4). నారయ్య కట్టుకురి, తండ్రి సత్తయ్య, వయస్సు: 40 సం॥ వృత్తి: స్వయం ఉద్యోగి, నివాస ఇంటి నం. 1-52/ఎ/4 (లేదా) 1-52/ఎ/జి, గొడకొండ్ల, గ్రామం, చింతపల్లి, నల్గొండ-508250,, బి/ఓ. "సిద్ది వినాయక టెంట్ హౌస్" ప్రొప్రైటర్, వి.టి. నగర్, మెయిన్ రోడ్, చింతపల్లి, నల్గొండ-508250. సెల్:9951157057. ........ రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/గ్యారంటర్లు/చట్టబద్ధ వారసులు

**LBNGRTF1605310003 - స్థిరాస్తి వివరణ :** రిజిస్ట్రేషన్ జిల్లా రంగారెడ్డి, సబ్ జిల్లా ఇబ్రహీంపట్నంలోని రంగారెడ్డి జిల్లా, యాచారం మండలం మాల్ గ్రామం, గ్రామపంచాయతీ క్రింద నల్లవెల్లి గ్రామ 37 చ.గ.లు లేదా 30.93 చ.మీ.ల. విస్తీర్ణం (ప్లాట్ నం. 78 గల కొలతలతో డి.నం. 5-32 గల ఇల్లు యావత్తు. **సరిహద్దులు: తూర్పు: వై. జయమ్మ భూమి వాస్తవంగా 5-36, పడమర : రోడ్డు, ఉత్తరం : రోడ్, దక్షిణం : చందూరు నుండి రోడ్,**

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్యవడ్డీ మరియు వర్తించు చార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను ఈ నోటీసు ద్వారా కోరడమైనది, విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన అతని సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతరత్రా ద్వారా బదిలీ చేయరాదని రుణగ్రహీతలను నిషేధించడమైనది.

తేది: 14.02.2026. | సం/- అధీకృత అధికారి.
ప్రదేశం: రంగారెడ్డి & నల్గొండ. | శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్


# కరీంనగర్ మేయర్ పీఠం బిజెపిదే



చేజిక్కించుకున్న తామే కరీంనగర్ మేయర్ పీఠం పక్కా ప్లాన్‌తో వ్యూహాత్మకంగా దక్కించుకోబోతున్నామని స్పష్టం చేశారు. ప్రజల నిర్ణయానికి వ్యతిరేకంగా కాంగ్రెస్, బీఆరఎస్ వ్యవహరిస్తే.. వారి మధ్య ఉన్న లోపాయికారి ఒప్పందం బయట పెడతానని తేల్చి చెప్పారు. ప్రతి ఎన్నికల్లోనూ కాంగ్రెస్, బీఆరఎస్‌కు అనుసంధానకర్తగా ఎంఐఎం పనిచేస్తుందని ఆరోపించారు. కరీంనగర్‌లో కార్యకర్తల కష్టం, ప్రధాని మోదీ ఆశీస్సులతో గెలవడం సంతోషంగా ఉందని కేంద్రమంత్రి హర్షం వ్యక్తం చేశారు. స్వతంత్ర అభ్యర్థులు భాజపాలో చేరారని, మేయర్ పీఠానికి అవసరమైన మ్యాజిక్ ఫిగర్ దాటేశామని వెల్లడించారు. మున్సిపల్ పీఠం ఎన్నికలో కాంగ్రెస్, బీఆరఎస్, ఎంఐఎంతో పొత్తు ఉండదని స్పష్టం చేశారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ అభివ□ద్ధి కోసం ఇప్పటివరకూ రూ.1,400 కోట్ల పనులు చేశామని తెలిపారు. ఎన్నికల్లో భాజపా అభ్యర్థులను గెలిపించినందుకు కరీంనగర్ ప్రజలకు బండి క□తజ్ఞతలు చెప్పారు. ఎంఐఎం రివైవల్ డే నిర్వహించడంపై కేంద్రమంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. దేనికోసం రివైవల్ డే చేస్తున్నారని ప్రశ్నించారు. రజాకర్ల రాజ్యం తెస్తారా.. మహిళలను కించపరిచి బతుకమ్మ ఆడిస్తారా.. పాత రాజ్యం తెస్తామని ఎంఐఎం రివైవల్ డే చేస్తుందా? అని నిలదీశారు. వారి ఆటలు సాగనివ్వమని స్పష్టం చేశారు. ఎంఐఎం ప్రాబల్యం ప్రతి ఎన్నికల్లో తగ్గుతుందని, భాజపా బలపడుతూ వస్తోందని చెప్పారు. రాష్ట్రంలో భాజపా జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. భాజపా అభ్యర్థుల విజయం పట్ల రాష్ట్ర పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి ఆయన మిఠాయిలు పంచుకుని ఆనందం వ్యక్తం చేశారు. కరీంనగర్‌లో మేయర్ పదవి కోసం ప్రధాన పార్టీల మధ్య రాజకీయ పరిణామాలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. 'మేయర' పదవి కోసం బీఆరఎస్ తన సిద్ధాంతాలను పక్కన పెట్టి కాంగ్రెస్, ఎంఐఎం కుమ్మక్కైనట్లు ప్రచారం సాగుతోంది. భారతీయ జనతా పార్టీని ఓడించేందుకు మూడు పార్టీలు ఒక్కటైనట్లు సమాచారం. బీఆరఎస్, కాంగ్రెస్, ఎంఐఎం కలిసి బీజేపీని ఓడించేందుకు వ్యూహాలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. ఇండిపెండెంట్ కార్పొరేటర్‌ను మేయర్ అభ్యర్థిగా నిలబెట్టేందుకు బీఆరఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు మద్దతు ఇవ్వాలని నిర్ణయించినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో కాంగ్రెస్ నేతలు శుక్రవారం రాత్రి సదరు కార్పొరేటర్‌తో సమావేశమయ్యారు. అదే సమయంలో బీఆరఎస్ నేతలు కూడా కార్పొరేటర్‌తో రహస్యంగా చర్చలు జరిపినట్లు సమాచారం. ఇండిపెండెంట్లు, ఇతర కార్పొరేటర్లు, బీజేపీ సభ్యుల మద్దతు కోసం ఆఫర్లు ఇవ్వాలని కాంగ్రెస్, బీఆరఎస్ నేతలు సంకేతాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. తనకు మేయర్‌గా మద్దతిస్తే ఆర్థిక సహాయం కూడా అందిస్తానని కూడా ఆ ఇండిపెండెంట్ కార్పొరేటర్ సంప్రదింపులు జరుపుతున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ పరిణామాలను కమలం పార్టీ తీవ్రంగా పరిగణిస్తోంది. తమ పార్టీ కార్పొరేటర్లను ప్రలోభాలకు గురిచేయడాన్ని ప్రజాస్వామ్య విరుద్ధమైన చర్యగా బీజేపీ అభివర్ణిస్తోంది. కాంగ్రెస్, బీఆరఎస్, ఎంఐఎం మధ్య రహస్య ఒప్పందం ఉందని, ఇది ప్రజలను మోసం చేయడమేనని బీజేపీ ఆరోపిస్తోంది. ఈ మొత్తం ఎపిసోడ్‌పై కేంద్రమంత్రి, బీజేపీ కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ విపక్షాల డ్రామాలను ఆధారాలతో సహా ఎండగట్టేందుకు ఆయన సిద్ధమవుతున్నట్లు సమాచారం.

### తొలిదశ నపార్లమెంట్
# సమావేశాలు ముగింపు

సంపాదకీయం

పార్లమెంట్ బడ్జెట్ తొలిదశ సమావేశాలు ముగిసాయి. యధావిధిగా రాష్ట్రపతి ప్రసంగం, బడ్జెట్ ప్రసంగం, రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానం వంటివన్నీ యథాలాపంగా ముగించేశారు. నానాటికి తీసికట్టు నాగంబొట్లు అన్నట్లుగా..ఈ సమావేశాలను కూడా మొక్కుబడిగానే ముగించేశారు. బడ్జెట్ కేటాయింపుల్లో పెద్దగా మెరుపేలవి లేవు. ప్రభుత్వం చెబుతన్నదే చర్వితచరణంగా చెబుతున్నారు. ఇకపోతే స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాస తీర్మానం ఒకటి ఈ సమావేశాల్లో ప్రధాన అంశంగా మారింది. తమకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదన్నది ప్రధాన ప్రతిపక్షం ఆరోపణగా ఉంది. స్పీకర్, ప్రబుత్వానికి సంబంధించినంత వరకు ఇదో మరక లాంటిదే. చరిత్రలో ఫలానా స్పీకర్ తీరుపై అవిశ్వాసం పెట్టారని గుర్తుండిపోతుంది.నిజానికి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఎంతో ముఖ్యమైనవి. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చలోనే అనేక విషయాలు ప్రస్తావనకు వస్తాయి. పాలకపక్షాన్ని విపక్షాలు నిలదీస్తాయి. విపక్షాలకు అలాంటి అవకాశం రావడం లేదు. అలాగే అవకాశం వచ్చేలా విపక్షం కూడా వ్యవహరించడం లేదు. చర్చ జరిగితే ప్రజల సమస్యలు దేశానికి తెలిసేవి. కానీ మొక్కుబడి సమావేశాలు సాగుతున్న తీరు దురద□ష్టకరం. రాష్ట్రపతి ప్రసంగంపై రాజ్యసభలోనే ప్రధాని సమాదానం చెప్పి సరిపుచ్చారు. మోడీ అధికారంలోకి వచ్చాక విపక్షాల సమస్యలను ఆకళింపు చేసుకోవడమో లేదా, వారినుంచి చర్చను ఆహ్వానించడమో జరగడం లేదు. అర్థవంతమైన చర్చలను చూసి పార్లమెంట్ ఎన్నో ఏళ్లు గడిచి పోతున్నాయి. పార్లమెంటుకు ప్రధాని సమాధానం ఇవ్వకపోవడం చాలా బాధాకరం. ప్రతిపక్ష నేతగా రాహుల్ ప్రసంగానికి కూడా అవకాశం ఇవ్వడం లేదు. ఇకపోతే విపక్షనేతను పార్లమెంట్‌కు అనర్హుడిని చేయాలని బిజెపి సభ్యుడు కూడా ప్రతిపాదించడం కేవలం కక్షసాధింపు చర్యగానే చూడాలి. తమ తప్పుల్ని కప్పి పుచ్చుకోవడానికి, వాటి నుంచి ప్రజల ద□ష్టిని మళ్లించడానికి పాలకపక్షం చేస్తున్న ప్రయత్నాలు ఎంతోకాలం సాగవని గుర్తించాలి. అమెరికాతో ఒప్పందం కావచ్చు, యూరోపియన్ యూనియన్‌తో ఒప్పందం కావచ్చు..పార్లమెంటు చర్చించాల్సి ఉంది. ప్రభుత్వ తీసుకుంటున్న నిర్ణయాలపై చర్చ సాగాలి. కానీ అలా సాగడం లేదు. అధికార పార్టీ నేతలు అడుగడుగునా రాహుల్ గాంధీ నిలదీసి ప్రశ్నిస్తున్నారు. దానిబదులు అతను ఏం చెబుతాడో తెలుసుకుంటే బాగుండేది. రాహుల్ గాంధీ ఇస్తున్న వాయిదా తీర్మానాలు ఎలాగూ చర్చకు రావడం లేదు. కనీసం మరో విధంగా చర్చకు తీసుకునే అవకాశం గురించి రాహుల్ ఆలోచించడం లేదు. ఒకవేళ సమస్యలపై సిరయస్‌గానే చర్చ జరగాల్సి ఉంటే అందుకు అనేక రకాల మార్గాలు ఉన్నాయి. రూల్స్ పొజిషన్ ఉంది. అలా చర్చను కోరే అవకాశం సులువు. అమెరికాతో వాణిజ్య ఒప్పందం పేర నడుస్తున్న ప్రహసనంలో ఏం జరిగిందో దేశ ప్రజలకు తెలియాలి. అమెరికా మధ్యంతర ఒప్పందం కారణంగా దాని ప్రభావం మనదేశ రైతాంగంపై పడుతుందన్న భావన ఉంది. అలాంటిదేవి□ లేదని పాలకవర్గం చెబుతోంది. అవే విషయం పార్లమెంట్ వేదికగా చెప్పివుంటే బాగుండేది. దేశ ఉత్పత్తులపై సుంకాన్ని జీరో శాతానికి తేవడం అంటే.. ఇక్కడి చిన్న, సన్నకారు వ్యవసాయదారుల్ని, వ్యాపారుల్ని రోడ్డున పడేయడమేనని అంటున్నారు. దేశాన్ని పట్టి పీడిస్తున్న అనేక సమస్యలకు పార్లమెంట్ చర్చల ద్వారా పరిష్కారం చూపాల్సి ఉంది. అమెరికాతో వాణిజ్య ఒప్పంద నిర్ణయం చిన్నవిషయం కాదు. ఇది కేవలం మోడీకి సంబంధించినది అస్సలే కాదు. పార్లమెంటును విశ్వాసం తీసుకోవాల్సింది. కీలకమైన విషయాల్లో ఈ దేశ పార్లమెంటును విశ్వాసంలోకి తీసుకోవడం అవసరం. కానీ అలా జరగడంలేదు. వాణిజ్య ఒప్పందం కోసం రష్యాతో చమురు కొనుగోళ్లు తగ్గించినా అమెరికా మనల్ని పాకిస్తాన్‌తో సమానంగా చూడడం దురద□ష్టకరం. ఇప్పుడు ప్రధానిగా ఈ దేశ ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత మోడీపై ఉంది. అనేక సమస్యలను చర్చించడానికి పార్లమెంట్‌కు అవకాశం కల్పించాలి. ప్రజల అనుమానాలు నివ□త్తి చేయాలి. దేశ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నట్లు వస్తున్న ఆరోపణలకు సవివరమైన సమాధానం రావాల్సి ఉంది. అప్పుడే పార్లమెంట్‌కు విలువ ఉంటుంది. ఇందుకు తాము అనుగుణంగా ఉన్నామా లేమా అన్నది ఇరుపక్షాలు బేరీజు వేసుకోవాల్సి సమయం కూడా.

# భక్తుల కోరికలు నెరవేర్చే వేములాడ రాజన్న

### శివరాత్రికి వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ముస్తాబు



వేములవాడ పుణ్య క్షేత్రంలో వెలసిన దేవుడు వేములవాడ రాజన్న గా తెలుగు నాట ఎంతో ప్రసిద్ది. ఈ ఆలయానికి పౌరాణిక, చారిత్రిక ప్రాముఖ్యత ఎంతో ఉంది.

వేముల వాడ పూర్వ నామం లేంబుల వాటిక. కాలక్రమంలో "లేంబుల వాడ" గా ఆ తర్వాత "వేముల వాడగా" రూపాంతరం చెందినది. ఈ ఆలయాన్ని చోళ రాజులలో ప్రముఖుడైన రాజ రాజ నరేంద్రుడు నిర్మించినట్లు చరిత్రకాధారాలున్నాయి. క్రీ.శ. 750 నుండి 175 సంవత్సరాల పాటు చాళుఖ్యులు, ఇక్ష్వాకులు. పరి పాలించినట్లు ఇక్కడ లభ్యమైన చారిత్రక ఆదారాలను బట్టి తెలుస్తున్నది. ఒకనాడు ఈ ప్రాంతం శైవ, వైష్ణవ, జైన మతాలకు కేంద్రంగా వుండేదని తెలుస్తున్నది. అనంతర కాలంలో ఈ ప్రాతం కాకతీయుల, డిల్లీ సుల్తానుల ఆధీనంలో వున్నట్లు చరిత్రను బట్టి తెలుస్తున్నది. రాజ రాజేశ్వరుని వేములవాడ రాజన్న అని ప్రేమతో పిలుచుకుంటారు.

ప్రధాన ఆలయంలో రాజరాజేశ్వరునికి కుడి వైపున రాజ రాజేశ్వరీ అమ్మవారు, ఎడమ వైపున లక్ష్మి సమేత గణపతి ఉన్నారు. ఆలయ ముఖ ద్వారం పై గజలక్ష్మి, సింహ ద్వారానికి ఎదురుగా అనంత పద్మనాభ స్వామి ఆలయం వున్నది. ఆలయం చుట్టూ బాల రాజేశ్వర, విఠలేశ్వర, ఉమామహేశ్వర, బాలా త్రిపుర సుందరీ దేవి ఆలయాలున్నాయి. సమీపంలో నగరేశ్వర, వేణుగోపాలస్వామి మొదలగు ఆలయాలున్నాయి. జగన్మాత స్వరూపిణి అయిన బద్ది పోచమ్మ ఆలయం కూడ వున్నది. దేవాలయం ప్రక్కనే వున్న ధర్మకుండం (పుష్కరిణి) చాల పవిత్రమైనదిగా భక్తులు భావిస్తారు. దక్ష యజ్ఞ సమయంలో వీరభద్రుని చేతిలో చేతులు కోల్పోయిన సూర్య భగవానుడు, ఈ పుష్కరిణిలో స్నానం చేయగా చేతులు వచ్చాయని పురాణ గాథ.

దేవేరి శ్రీ పార్వతీ రాజరాజేశ్వరీదేవి సమేతుడై శ్రీ రాజరాజేశ్వరుడు లింగరూపంలో వెలసి నిత్య పూజలందు కుంటున్నాడు. శ్రీ కాశీనగరి, చిదంబరపురి, శ్రీశైల, కేదారాది శివక్షేత్రాల వలె వేములవాడ క్షేత్రం మహిమాన్వితమై భక్తకోటిని తరింప జేస్తున్నది. లేంబాల వాటికగా, భాస్కర క్షేత్రంగా, హరిహర క్షేత్రంగా నామాంతరాలు కలిగివున్న ఈ క్షేత్ర ప్రశస్తి భవిష్యత్తోత్తర పురాణంలోని రాజేశ్వర ఖండంలో పేర్కొన బడింది. కృత యుగంలో దేవేంద్రుడు లోక కంటకుడైన వృత్తాసురుడు అనే రాక్షసుని సంహరించి తదనంతరం సంక్రమించిన బ్రహ్మహత్యా పాతకం తొలగించేందుకు పలు క్షేత్రాదులు తిరుగుతూ వేములవాడ క్షేత్రానికి విచ్చేసి ధర్మకుండ పుష్కరిణిలో స్నానమాచరించి స్వామివారిని అర్చించి పునీతుడైనట్టు రాజేశ్వర ఖండంలో వివరించ బడింది. త్రేతాయుగంలో దక్షుడు గంధమాదన పర్వతంపై యజ్ఞం చేయగా, శివ యజ్ఞ భాగలేమితో యున్న మంత్ర పూతమైన హవిస్సును సూర్యుడు తీసుకొని తన నిజబాహువులు కోల్పోయాడట. శతవత్సరముల అనంతరం సూర్యుడు విప్రుల సూచనలపై ఈ క్షేత్రంలో స్వామివారిని ఆరాధించి తిరిగి బాహువులు పొందినట్లు, అందుకే ఈ క్షేత్రానికి భాస్కర క్షేత్రమని పేరు వచ్చినట్లు పురాణాంతర్గత కథనం. దండకారణ్య ప్రాంత సంచారణ సమయంలో శ్రీ సీతారామ లక్ష్మణులు, అరణ్య వాసంలో పంచ పాండవులు ఈ క్షేత్రాన్ని సందర్శించి పూజలు చేసినట్లు, స్వామివారి కృపకు పాత్రులైనట్లు స్థలపురాణ విదితం. కాశీ, చిదంబరం, శ్రీశైలం, కేదారేశ్వరంలను పావనం చేసిన తరువాత శివుడు వేములవాడ వేంచేసాడని పురాణ కథనం.

ఏ ఆలయంలోలేని ప్రత్యేక సాంప్రదాయం ఈ ఆలయంలో వున్నది. పిల్లలు పుట్టని దంపతులు పిల్లలు కలగాలని స్వామి వారికి మొక్కుకొని, పిల్లలు కలిగాక ఆ బాలునితో, ఒక కోడె దూడను తెచ్చి, ఆలయం చుట్టు తిప్పి ముందున్న స్థంబానికి కట్టి వెళతారు. దీన్నే కోడే మొక్కు అంటారు. కోడే దూడను తెచ్చుకోలేని దూర ప్రాంతం వారి సౌకర్యార్థం ప్రస్తుతం ఇక్కడ ఆ సమయానికి కోడే దూడలను అద్దెలకు ఇస్తారు. మహా శివ రాత్రి వంటి పర్వ దినాలల్లో కోడే మొక్కు చెల్లించుకొనే వారి సంఖ్య వేలలో వుండడాన్ని బట్టి చూస్తే ఈ ఆలయ ప్రాశస్త్యం ఎంత గొప్పదో తెలుస్తుంది. అదే విధంగా స్వామి వారికి బెల్లం సమర్పించడం కూడ ఇక్కడున్న మరో ఆచారం. మరెక్కడాలేని మరో ఆచారం కూడ ఇక్కడ మరొకటి వున్నది. రోగాల బారిన పడిన లేక ఇతర కష్టాల బారిన పడిన స్త్రీలు రాజ రాజేశ్వరునికి మొక్కుకొని అవి తీరాక ఆది బిక్షువు అడుగు జాడల్లోనే జీవితాంతం బిక్షాటన వృత్తిగా చేసుకొని, పార్వతిగా మహా శివునికే అంకితమై పోతారు. అలాంటి వారు ఈ ప్రాంతంలో వేల సంఖ్యలో వుంటారు.

శివరాత్రి రోజున మూడు లక్షలకు పైగా భక్తులు రాజరాజేశ్వర స్వామిని సేవించుకుంటారు. ఆ రోజున ప్రత్యేక పూజలు జరుపుతారు. వంద మంది అర్చకులతో మహాలింగార్చన జరుపుతారు. అర్ధరాత్రి వేళ శివునికి ఏకాదశ రుద్రాభిషేకం చేస్తారు. రాత్రివేళ దీపాలంకరణలతో దేవాలయం దేదీప్యమానంగా వెలుగుతూ ఉంటుంది. భక్తులకు ప్రత్యేక సౌకర్యాలు ఏర్పాటు చేస్తారు. అనేక సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి.

వేములవాడ కరీంనగర్‌కు 36 కిమీల దూరంలో కరీంనగర్ – కామారెడ్డి దారిలో ఉంటుంది. హైదరాబాద్ నుంచీ, కరీంనగర్ నుంచీ ఎక్స్ ప్రెస్ బస్సులు నడుస్తుంటాయి.

ఈ నెల 15న మహా శివరాత్రి ఉత్సవాలకు తగిన ఏర్పాట్లు పూర్తి చేశారు.

15న ఆది వారం ఉదయం 3.30నుండి 3.40వరకు ఆలయ శుద్ధి, మంగళ వాద్యాలు, 3.40నుండి 4.20వరకు సుప్రభాతం, 4.30నుండి 6వరకు ప్రాతః కాల పూజ, అనువంశిక అర్చకుల దర్శనం, 7గంటలకు టిటిడి మరియు 8గంటలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పక్షాన పట్టు వస్త్రాల సమర్పణ, సాయంత్రం 4గంటలకు శివ దీక్షా స్వాముల దర్శనం, 6.05గంటలకు శ్రీ స్వామివారి కళ్యాణ మంటపంలో మహా లింగార్చన, రాత్రి 11.35కు లింగోద్భవ కాలమందు మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహిస్తారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్**
**కాలమిస్ట్**
**9440595494**

# శివరాత్రి
## రుద్రుడికి ప్రీతకరం

### ఉపవాసంతో స్వామికి అర్చన మంచిది


ద్రాక్షారామం : శివుడికి ఎంతో ప్రీతికరమైన రోజు మహాశివరాత్రి. హిందువులు పెద్ద పండుగల్లో శివరాత్రి ఒకటి. పార్వతీదేవిని శివుడు పెళ్లాడిన రోజునే ఈ పండుగగా జరుపుకుంటారు. అలాగే శివపురాణంలో మహాశివరాత్రికి సంబంధించి ఇంకొన్ని కథలు కూడా ఉన్నాయి. మాఘమాసంలోని క□ష్ణ పక్ష చతుర్దశి రోజున మహాశివరాత్రి వస్తుంది. ఈ రోజున శివుడిని భక్తి, పూజలతో కొలిస్తే అంతా మంచి జరుగుతుందని నమ్ముతారు. ఈ ఏడాది అలాంటి పవిత్రమైన రోజు ఫిబ్రవరి 15న వచ్చింది. దేశమంతటా శివాలయాల్లో పెద్ద ఎత్తున శివరాత్రి సంబరాలు జరుగుతుంటాయి. శివరాత్రి అనగానే అందరికీ వెంటనే గుర్తొచ్చేది. ఉపవాసం, జాగరణ. ఈ రోజున ఉపవాసం ఉండి, రాత్రి జాగరణ చేస్తే పుణ్యం దక్కుతుందని భక్తులు ప్రగాఢంగా నమ్ముతారు.శివరాత్రి నాడు తెల్లవారుజామునే లేచి, స్నానం చేసి ఆ తర్వాత శివరాత్రి వ్రతాన్ని మొదలుపెట్టాలి. ఈ వ్రతం చేసేటప్పుడు ఉపవాసం, జాగరణం, బ్రహ్మచర్యం అనే నియమాలు పాటించాలి. ఇంట్లోనే గానీ, ఆలయంలోగానీ వ్రతాన్ని ఆచరించవచ్చు. రాత్రంతా జాగరణం ఉండి, ఉదయాన్నే స్నానం చేశాక మళ్లీ పూజ చేసి వ్రతాన్ని విడవాలి. అన్నం లాంటి రోజూ తీసుకునే ప్రధాన ఆహారం కాకుండా పాలు, పండ్లు మాత్రమే, అదీ సాయంత్రం పూటనే తీసుకోవాలి. ఇతరులతో దైవ సంబంధమైన మాటలనే ఎక్కువగా మాట్లాడితే మంచిది. ఓం నమః శివాయ మంత్రాన్ని జపిస్తూ ఉండాలి. అనారోగ్యంతో ఉన్నప్పుడు ఉపవాసం ఉండకండి.మహా శివరాత్రి నాడు భక్తులు ఉపవాస దీక్షను పాటిస్తారు. చాలామంది కఠినంగా ఉండి.. కనీసం నీరు కూడా తాగరు. దీనిని నిర్జల ఉపవాసం అంటారు. కొంతమంది పాలు పండ్లు లాంటి సాత్విక ఆహారం తీసుకుంటారు. ప్రస్తుతం జీవన ప్రమాణాల ద□ష్ట్యా పెరుగు, మజ్జిగ, కొబ్బరి నీరు □డై ఫ్రూట్స్ వంటివి కూడా తినవచ్చు. శివరాత్రి మరుసటి రోజు సూర్యోదయం అయిన తరువాత ఉపవాస దీక్షను విరమించాలి. మహాశివరాత్రి ఉపవాస సమయంలో కొన్ని ఆహారాలను ఖచ్చితంగా తినకూడదు. వీటిలో గోధుమలు, బియ్యం, పప్పులు మరియు పప్పుధాన్యాలు వంటి ధాన్యాలు ఉన్నాయి. ఉల్లిపాయలు, వెల్లుల్లి , ఉడికిన పదార్ధాలను తినకూడదు. ఇంకా వీటితో పాటుగా మద్యం, పొగాకు వంటి వాటికి దూరంగా ఉండాలని పండితులు చెబుతున్నారు. శివరాత్రికి చేసే జాగరణ మనలో ఉన్న శివత్వాన్ని జాగ□తం చేస్తుంది. జాగరణం మనలో ఉన్న శివుడిని జాగ□తం చేస్తుంది, తమస్సును తొలగిస్తుంది.

# అభివృద్ధి, సంక్షేమం జోడెడ్లలా పరుగులు

**రూ. 3,32,205 కోట్లతో బడ్జెట్ ప్రతిపాదనలు**
**రెవెన్యూ వ్యయం రూ. 2,56,143 కోట్లు**
**మూలధన వ్యయం రూ. 53,915 కోట్లగా అంచనా**
**రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.6,000 కోట్లు**
**విద్యుత్ రంగానికి రూ.13,934 కోట్లు**
**రోడ్లు, పోర్టు, ఎయిర్‌పోర్టులకు రూ.13,546 కోట్లు**
**ఎన్టీఆర్ వైద్య సేవకు రూ.4,000 కోట్లు**
**జల్ జీవన్‌కు రూ.4,000 కోట్లు**
**మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు రూ.9,906 కోట్లు**
**అన్నదాత సుఖీభవకు రూ.6,600 కోట్లు**
**పోలవరం రూ.6,105 కోట్లు కేటాయింపు**
**విభజన సమస్యలతో పాటు, గత ఐదేళ్ల నష్టాలను అధిగమించేలా ముందుచూపు**
**బడ్జెట్ అంటే కేవలం లెక్కులు మాత్రమే కాదు**
**బడ్జెట్ ప్రవేశ పెట్టిన ఆర్ధిక మంత్రి పయ్యావుల కేశవ్**

అమరావతి, నినాదం:

2026`27కు సంబంధించిన వార్షిక బ్జడెట్‌ను ప్రవేశపెట్టారు. రూ.3,32,205 కోట్లతో బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నట్లు ఏపీ అసెంబ్లీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చెప్పారు. తమ ద□ష్టిలో బడ్జెట్ అంటే కేవలం పద్దుల ప్రకటన కాదని.. రాష్ట□భివ□ద్ధి, ప్రజా సంక్షేమాన్ని జోడెడ్ల బండిలా పరుగులు పెట్టించాలనే సంకల్పం లాంటిదని మంత్రి పయ్యావుల పేర్కొన్నారు. వరుసగా మూడోసారి ఆయన బడ్జెట్‌ని ప్రవేశ పెట్టారు. ఒకసారి ఓటాన్ అకౌంట్ బడ్జెట్.. రెండు సార్లు పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. 2026`27 ఆర్థిక సంవత్సరానికి రూ. 3,32,205 కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టిన పయ్యావుల.. రెవెన్యూ వ్యయం రూ. 2,56,143 కోట్లు, మూలధన వ్యయం రూ. 53,915 కోట్లగా అంచనా వేశారు. రెవెన్యూ లోటు రూ. 22,002 కోట్లు, ద్రవ్య లోటు రూ. 75,868 కోట్లగా అంచనా వేశారు. అయితే, రాష్ట్ర రెవెన్యూ లోటు గణనీయంగా తగ్గింది అని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. 2025`26 రివైజ్డ్ అంచనాల ప్రకారం రెవెన్యూ లోటు రూ. 41, 118.36 కోట్లుకు చేరింది. 2026`27 బడ్జెట్ అంచనాల ప్రకారం రెవెన్యూ లోటు రూ. 22, 002.50 కోట్లు ఉంది. 2025`26 రివైజ్డ్ అంచనాల ప్రకారం రూ. 80,567.47 కోట్ల ద్రవ్య లోటుగా నమోదు అయింది. ఇక, 2026`27బడ్జెట్ అంచనాల ప్రకారం ద్రవ్య లోటు రూ. 75,868.09 కోట్లుగా ఉండొచ్చని అంచనా. 2026`27 వార్షిక బ్జడెట్: రూ.3,32,205 కోట్లు కాగా, రెవెన్యూ వ్యయం: రూ.2,56,143 కోట్లు,మూలధన వ్యయం: రూ.53,915 కోట్లు,రెవెన్యూ లోటు: రూ.22,002 కోట్లు,ద్రవ్య లోటు: రూ.75,868 కోట్లుగా చూపారు. ప్రధానంగా రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.6,000 కోట్లు, విద్యుత్ రంగానికి రూ.13,934 కోట్లు, రోడ్లు, పోర్టు, ఎయిర్‌పోర్టులకు రూ.13,546 కోట్లు, 'వీబీ జీ రామ్ జీ'కి రూ.8,365 కోట్లు, గ□హ నిర్మాణ రంగానికి రూ.5,451 కోట్లు, పరిశ్రమలకు రూ.3,161 కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. సర్దుబాటు నిధి రూ.1,500 కోట్లు, స్వచ్ఛ భారత్ మిషన్‌కు రూ.1,037 కోట్లు, ఎన్టీఆర్ వైద్య సేవకు రూ.4,000 కోట్లు, జల్ జీవన్‌కు రూ.4,000 కోట్లు కేటాయించారు. మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు రూ.9,906 కోట్లు, అన్నదాత సుఖీభవకు రూ.6,600 కోట్లు, పోలవరం రూ.6,105 కోట్లు, రాష్ట్రీయ క□షి వికాస్ యోజన రూ.1,927 కోట్లు, ధరల స్థిరీకరణ నిధి రూ.500 కోట్లు, మత్స్యకార సేవలో రూ.260 కోట్లు, పంటల బీమా రూ.250 కోట్లు, పీఎం క□షి సించాయి యోజన రూ.190 కోట్లు కేటాయించారు. సంక్షేమ పథకాలు, కార్యక్రమాలకు కేటాయింపులు పరిశీలిస్తే ...ఎన్టీఆర్ భరోసా `రూ.27,719 కోట్లు,దీపం 2.0 `రూ.2,601 కోట్లు, వివిధ వర్గాలకు ఆర్థిక మద్దతు ` రూ.2,320 కోట్లు, □స్త్రీశక్తి ` రూ.1,420 కోట్లు, వీకర్ సెక్షన్లకు సబ్సిడీ, ఉచిత విద్యుత్ `రూ.600 కోట్లు, ఆటో □డైవర్ల సేవలో ` రూ.450 కోట్లు, తల్లికి వందనం రూ.9,668 కోట్లు □స్త్రీ, శిశు సంక్షేమం రూ.4,581 కోట్లు,ఉపకార వేతనాలు రూ.3,836 కోట్లు ,సమగ్ర శిక్ష రూ.2,946 కోట్లు ఉన్నత విద్య రూ.2,566 కోట్లు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం` రూ.2,161 కోట్లు ,మనబడి మన భవిష్యత్ రూ.1,500 కోట్లు, నైపుణ్యాభివ□ద్ధి కిరూ.1,232 కోట్లు,పీఎం స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా రూ.707 కోట్లు, సర్వేపల్లి రాధాక□ష్ణ విద్యార్థి మిత్రకు రూ.654 కోట్లు, యువత, క్రీడలు రూ.438 కోట్లు కేటాయించారు. శాఖల వారిగా బ్జడెట్ కేటాయింపులు పరిశీలిస్తే... వ్యవసాయ అనుబంధ రంగాలు ` రూ.13,598 కోట్లు, పంచాయతీరాజ్ శాఖ ` రూ.22,942 కోట్లు, మున్సిపల్ శాఖ ` రూ.14,539 కోట్లు జలవనరుల శాఖ ` రూ.18, 224 కోట్లు, పాఠశాల విద్యాశాఖ ` రూ.32,308 కోట్లు, ఇంధన శాఖ ` రూ.13,934 కోట్లు, సాంఘిక సంక్షేమ శాఖ `రూ.11,118 కోట్లు, కార్మిక శాఖ ` రూ.735 కోట్లు, గ□హ నిర్మాణ శాఖ ` రూ.6357 కోట్లు, రోడ్లు, భవన నిర్మాణాల శాఖ ` రూ.9,856 కోట్లు, హోం శాఖ ` రూ.9,165 కోట్లు కేటాయించారు. ఇక ఇతర కేటాయింపులు పరిశీలిస్తే ..పోలీస్ శాఖకు 3 వేల కొత్త వాహనాలు కొత్త పోలీస్ అకాడవి□ కోసం 94 ఎకరాలు,ఎన్టీఆర్ వైద్య సేవకు రూ.4,000 కోట్లు,జల్ జీవన్‌కు రూ.4,000 కోట్లు,స్వచ్ఛ భారత్ మిషన్‌కు రూ.1,037 కోట్లు,విశాఖ ఆర్థిక ప్రాంతానికి రూ.28,000 కోట్లు,రాయలసీమ గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌కు రూ.30,000 కోట్లు, కేటాయించారు. వరుసగా మూడోసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం తన అద□ష్టమని అన్నారు. స్వర్ణాంధ్ర లక్ష్యానికి అనుగుణంగా బ్జడెట్ రూపొందించినట్లు తెలిపారు. తమ ద□ష్టిలో బడ్జెట్ అంటే కేవలం పద్దుల ప్రకటన కాదని.. రాయలసీమ రైతుల కలలను సాకారం చేసేది బడ్జెట్ అన్నారు.





కుటుంబాన్ని నడిపిస్తున్న గ□హిణికి భరోసా ఇచ్చేది బడ్జెట్ అని చెప్పుకొచ్చారు. రాష్ట్రాభివ□ద్ధి, సంక్షేమం జోడెద్దుల బండిలో పరుగులు పెట్టించాలనే సంకల్పం తమది అని స్పష్టం చేశారు. బ్రాండ్ చంద్రబాబు వల్లే స్వర్ణాంధ్ర సాకారమన్నారు ఆర్థిక మంత్రి . గూగుల్‌తో ఏపీ ప్రభుత్వం చేసుకుంది బాహుబలి ఒప్పందమని తెలిపారు. రైతుల కలలను నెరవేర్చేలా, యువతకు ఉద్యోగవకాశాలు కల్పించేలా, తన బిడ్డలను చక్కగా పెంచాలనే తల్లికి భరోసా ఇచ్చేలా బడ్జెట్ ఉందన్నారు. పాలన ఎలా చేయకూడదో అనేది గత ప్రభుత్వ రాష్ట్రానికి చేసిన నష్టాన్ని చూస్తే అర్థమవుతుందని తెలిపారు . గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిదిద్దేలా 2024లో బడ్జెట్ ప్రవేశపెడితే... స్వర్ణాంధ్ర విజన్`2047కు బాటలు వేస్తూ 2025లో పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టామని చెప్పారు. ఆర్థిక విధ్వంసం ఎదుర్కొన్న రాష్ట□న్ని సరిదిద్దడానికి రెండేళ్ల సమయం ఎంత మాత్రమూ సరిపోదని మంత్రి చెప్పారు. Sష్ట్రానికి విభజనతో జరిగిన నష్టంతో పాటు... గత ప్రభుత్వ పాలన కూడా తీవ్ర నష్టాన్ని మిగిల్చిందన్నారు మంత్రి. చాలా సవాళ్లు ఉన్నా రాష్ట్రం చెప్పుకోదగ్గ స్థాయిలో అభివ□ద్ధి జరిగిందని చెప్పడానికి గర్వపడుతున్నానని అన్నారు. ఇప్పటి వరకు ఏం సాధించాం... ఇంకా ఏం సాధించాలనే అంశాల ఆధారంగా బ్జడెట్ రూపొందించామని మంత్రి తెలిపారు. ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకు అన్ని ప్రాంతాల్లోనూ అభివ□ద్ధి చేయాలనే సంకల్పంతో ఈ బడ్జెట్‌ను తీర్చిదిద్దామన్నారు. కాగితాలకే పరిమితం కాకుండా... క్షేత్ర స్థాయిలో సంక్షేమాన్ని అమలు చేయడమే లక్ష్యంగాబడ్జెట్ రూపొందించామని మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు.


# పిల్లల ప్రాణాలు తీస్తున్న క్యాన్సర్ వ్యాధి

**(15 ఫిబ్రవరి ''అంతర్జాతీయ బాల్య క్యాన్సర్ దినోత్సవం'' సందర్భంగా)**

ప్రపంచ దేశాల్లో తక్కువ లేదా మధ్య ఆదాయ దేశాల బాలలు, ముఖ్యంగా తూర్పు మధ్యధరా ప్రాంత దేశాల్లో పిల్లలు పలు అనారోగ్యాలతో పాటు ప్రమాదకరమైన క్యాన్సర్ బారినపడి చావు బతుకుల మధ్య పోరాటం చేస్తున్నారని ఐరాస హెచ్చరికలు చేయడం బాధాకరం. ప్రపంచవ్యాప్తంగా పిల్లల మరణాలకు క్యాన్సర్ కూడా కారణం కావడం, ప్రతి ఏట 4 లక్షల పిల్లల్లో కొత్త కేసులు బయట పడడం ప్రమాద హెచ్చరికగా తీసుకోవాలి. పేద దేశాల్లో రోగ నిర్థారణ సేవలు, చికిత్సలు, సహాయ సేవల విస్తరణలు, వైద్యుల అందుబాటు చాలా పరిమితంగా ఉండడంతో ఈ సమస్య ప్రాణాంతకంగా మారడం గమనిస్తున్నాం. పేదరికంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న యుద్ధాలు, అంతర్గత సంక్షోభాలతో పిల్లల ఆరోగ్యాలను గాలికి వదిలి వేయడం, శరణార్థి శిబిరాల్లో వైద్య సౌకర్యాలు కొరవడడంతో క్యాన్సర్ వలలో బాల్యం చిక్కుకొని గిలగిల కొట్టుకుంటూ ప్రాణాంతకంగా మారుతున్నది. క్యాన్సర్ భూతాన్ని తరిమేయడానికి తగిన వైద్య సౌకర్యాలను అన్ని ప్రాంతాల్లో నెలకొల్పాలి. అధిక ఆదాయ దేశాల్లో 80 శాతం వరకు క్యాన్సర్ బారిన పడిన పిల్లలు చికిత్స పొంది ఆరోగ్యంగా జీవిస్తున్నారు. అల్పాదాయ దేశాల్లో కేవలం 30 శాతం పిల్లలు మాత్రమే చికిత్సలతో పూర్తిగా నయం చేయబడి ఆరోగ్యాలను తిరిగి పొందుతున్నారు. అధిక ఆదాయ దేశాల్లో 96 శాతం, అల్ప ఆదాయ దేశాల్లో 29 శాతం క్యాన్సర్ ఔషధాలు అందుబాటులో ఉంటున్నాయి.

అంతర్జాతీయ బాల్య క్యాన్సర్ దినోత్సవం:-2026 ఇతివృత్తం:

బాల్యాన్ని చిదిమేయ చూస్తున్న క్యాన్సర్ వ్యాధి పట్ల అవగాహన, తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రభుత్వాలను సన్నద్ధం చేయడం, కనీస వైద్య ఆరోగ్య సౌకర్యాలను కల్పించడం లాంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని ఐరాస ప్రతి ఏట 15 ఫిబ్రవరి రోజున విశ్వవ్యాప్తంగా "అంతర్జాతీయ బాల్య క్యాన్సర్ దినోత్సవం (ఇంటర్నేషనల్ చైల్డ్‌వుడ్ క్యాన్సర్ డే)" నిర్వహించాలని మార్గనిర్దేశనం చేస్తున్నది. బాల్యాన్ని పలు రకాల క్యాన్సర్లు భయపెడుతున్నాయి. ల్యూకేమియా, మెదడు ట్యూమర్స్, కేంద్ర నాడీమండల ట్యూమర్స్, లింఫోమాస్, ఎముకల క్యాన్సర్లు, నేత్ర క్యాన్సర్, పలు రకాల ఇతర ట్యూమర్స్ సోకి బాలలు ప్రాణాలను అరచేతుల్లో పెట్టుకొని భయపడుతూ, బలవంతంగా శ్వాసలు పీల్చుతున్నారు. వీటిని ముందస్తుగా గుర్తించడం, సరైన వైద్య చికిత్స సౌకర్యాలను కల్పించడం, ప్రత్యేక వైద్యులను అందుబాటులో ఉంచడం, వైద్యశాలలు నెలకొల్పడం, రోగులతో పాటు




రోగుల కుటుంబ సభ్యుల్లో భరోసా నింపడం విధిగా నిరంతర ప్రక్రియగా జరగాలి. అంతర్జాతీయ బాల్య క్యాన్సర్ దినోత్సవం-2026 ఇతివృత్తంగా "సవాళ్ల నుంచి సానుకూల మార్పుల వరకు సానుకూల ప్రభావాన్ని ప్రదర్శించడం" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. బాలల క్యాన్సర్లకు ప్రత్యేక కారణాలు తెలుసుకోవడం కష్టం. పలు సందర్భాల్లో జన్యుపరమైన కారణాలతో బాలలకు క్యాన్సర్ సోకుతున్నది. బాలల క్యాన్సర్ చికిత్సల్లో కీమోథెరపీ, సిస్టమిక్ థెరపీ, రేడియోథెరపీ లాంటి ప్రధాన పద్ధతులు వాడుకలో ఉన్నాయి. ముందస్తు లేదా ప్రాథమిక లేదా తొలి దశలోనే గుర్తించడం వల్ల ప్రాణాలను కాపాడడానికి వీలు ఉంటుంది.

బాల్య క్యాన్సర్ సమస్యలు విసురుతున్న సవాళ్లను దృష్టిలో పెట్టుకొని ప్రపంచవ్యాప్తంగా లయన్స్ ఇంటర్నేషనల్ లాంటి స్వచ్ఛంద సంస్థలు బాలల క్యాన్సర్ సమస్యలకు తగు పరిష్కారాలను చూపించే ప్రయత్నాలు చేస్తున్నాయి. పిల్లలు, కౌమారదశ యువతలో బయట పడుతున్న క్యాన్సర్లను తొలి దశలోనే గుర్తించి వారి పరిపూర్ణ జీవితాల్లో వెలుగులు నింపే ప్రయత్నాలు చేయాలి. రోగులకు, కుటుంబ సభ్యులకు అండగా నిలవాలి. ఇలాంటి ప్రాణాంతక వ్యాధులను కట్టడి చేయడం లేదా వైద్య చికిత్సలతో బయట పడడానికి పిల్లలు, కుటుంబాలు, వైద్య సిబ్బంది, పౌర సమాజం సమన్వయంతో పనిచేస్తూ తగిన వైద్య ఆరోగ్య సౌకర్యాలను కల్పించాలి. రానున్న రోజుల్లో క్యాన్సర్ కారణ మరణాల నుంచి బాలల్ని తప్పించడం కనీస కర్తవ్యంగా పౌర సమాజం కంకణం కట్టుకోవాలి. బాలల క్యాన్సర్ మరణాలు నమోదు కాని ప్రపంచాన్ని నిర్మించడానికి ప్రతి ఒక్కరు విధిగా బాధ్యత తీసుకోవాలి.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

ఈ సమస్యలు ఉన్నవారు పొరపాటున

# ఉల్లి జోలికి వెళ్లకండి..!





కొందరు వ్యక్తులు ఉల్లిపాయలు తినడం వల్ల సమస్యల భారీన పడే అవకాశం ఉంది. అలాంటి వాటికి దూరంగా ఉడడం మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా జీర్ణ సమస్యలు ఉన్నవారు ఉల్లిపాయలు తినే విషయంలో జాగ్రత్తగా ఉండాలంటున్నారు.
కొంతమంది ఉల్లిపాయలు తిన్న తర్వాత ఉబ్బరం, గ్యాస్ అసౌకర్యానికి గురవుతారు.

**ఈ లక్షణాలు ప్రకోప ప్రేగు సిండ్రోమ్ లేదా గ్యాస్ట్రిక్ సమస్యలు ఉన్నవారిలో మరింత ఎక్కువగా కనిపి స్తాయి. అలాంటి వారు ఉల్లిపా లను తినడం తగ్గించడం లేదా పూర్తిగా మానేయడం చాలా ఉత్తమం అని నిపుణులు చెబుతున్నారు. ఇదే కాదు ఉల్లిపాయలు అంటే అలర్జీ ఉన్నవారు కూడా వాటికి దూరంగా ఉండాలి. మీరు ఉల్లిపాయలు తిన్నప్పుడు చర్మంపై దద్దుర్లు, గొంతు నొప్పి లేదా ముక్కు కారడం వంటి లక్షణాలు కనిపిస్తే మీరు వెంటనే అప్రత్తమం అవ్వాలి.**

ఈ లక్షనాలు అలెర్జీకి సంకేతం కావచ్చు. కాబట్టి మీరు ఉల్లిపా యలు తిన్నప్పుడు ఇలాంటి సమస్యలు ఎదుర్కొంటే వెంటనే వైద్యులను సంప్రదించండి. అలాగే అధిక ఆమ్లత్వం ఉన్నవారు ఉల్లిపాయలకు దూరంగా ఉండాలి. లేదంటే మీరు పచ్చిఉల్లిపాయలు తిన్నప్పుడు గుండెల్లో, కడుపులో మంట వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. అందుకే ఈ సమస్యలు ఉన్నవారు ఉల్లిపాయలను బాగా ఉడికించి తినడం లేదా వాటిని పూర్తి మానేయడం మంచిది. ఉల్లిపాయలు శరీరంలో రక్తపోటును తగ్గించే లక్షణాలను కలిగి ఉంటాయి. కాబట్టి రక్తపోటుతో బాధపడే వ్యక్తులు ఉల్లిపాయల విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఈ సమస్య ఉన్న వ్యక్తులు ఉల్లిపాయలు తింటే తలతిరగడం, బలహీనత వంటి సమస్యలను ఎదుర్కొనే అవకాశం ఉంది.

## ఉల్లిపాయల్లో ఏముందో తెలుసుకోండి..!

**ఉల్లిపాయల్లో రకాలున్న సంగతి తెలిసిందే. ఉల్లి చేసే మేలు తల్లి కూడా చేయదనే విషయం తెలిసిందే. అయితే ఉల్లిపాయల్లో ఆరోగ్యానికి మేలు చేసే ఎన్నో పోషకాలున్నాయి. ఉల్లిపాయల్లో విటమిన్ సి, విటమిన్ బి2 వంటి ధాతువులు ఉన్నాయి.**

అంతేగాకుండా విటమిన్ ఎ, విటమిన్ కె కూడా ఉల్లిలో ఉన్నాయి. ఇవేగాకుండా.. కాపర్, ఫాస్పరస్, మెగ్నీషియం, పొటాషియం, మాంగనీస్, పీచు ఉన్నాయి. మధుమేహాన్ని నియంత్రించాలంటే ఉల్లిని తప్పకుండా డైట్‌లో చేర్చుకోవాల్సిందేనని ఆరోగ్య నిపుణులు అంటున్నారు.

ఉల్లిపాయలో యాంటీ-బ్యాక్టీరియల్ లక్షణాలు న్నాయి. జీర్ణ సమస్యలకు ఉల్లి చెక్ పెడుతుంది. ఉల్లిలోని విటమిన్ సి వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది.

తద్వారా అనారోగ్య సమస్యలు దరిచేరవు. ఇంకా ఉల్లిపాయలో ఉన్న కార్బొహైడ్రేట్ పెద్ద పేగు క్యాన్సర్‌ను నిరోధిస్తుంది. కంటి చూపుకు మేలు చేసే ఉల్లిపాయలు.. దృష్టిలోపం, కంటి సమస్యలను నయం చేస్తుంది.

ఇంకా ఉల్లిపాయ గుండె ఆరోగ్యానికి మంచిది. ఉల్లి శరీరంలోని కొవ్వును కరిగించి గుండెకు మేలు చేస్తుంది. ఇందులోని సల్ఫర్.. రక్తపోటును నియంత్రించింది. ఉల్లిలోని క్రోమియం మధుమేహాన్ని నిరోధిస్తుంది. రక్తంలోని కొలెస్ట్రాల్‌ను తగ్గించి, గ్లోకోజ్ స్థాయుల్ని పెంచుతుంది. యాంటీ బ్యాక్టీరియల్?గా పనిచేసే ఉల్లిపాయను వంటల్లో అధికంగా తీసుకోవడం ద్వారా జలుబు, జ్వరంతో పాటు అనారోగ్య సమస్యలను దూరం చేసుకోవచ్చునని ఆరోగ్య నిపుణులు అంటున్నారు.

Mutton Benefits



# మటన్ మాయాజాలం!

మటన్.. ఇది రుచితో పాటు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే వంటకం. మటన్‌లో మన శరీరానికి అవసరమైన అనేక పోషకాలు ఉంటాయి. మటన్‌లోని ప్రతి భాగానికి దాని స్వంత ప్రత్యేకమైన ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. మటన్ లివర్, మటన్ తల, మటన్ కాళ్ళు, ఇలా అన్ని పార్టులు మన ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయి. ఇప్పుడు ఒక్కో పార్టు అందించే ప్రయోజనాలను క్లియర్ పరిశీలిద్దాం.

## మటన్‌లోని ఈ భాగాలు తింటే ఎన్ని ప్రయోజనాలో!

### మటన్ లివర్:

మటన్ లివర్ తినడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ఇందులో ఐరన్, విటమిన్ బి12 వంటి ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ మటన్ లివర్‌ను మన ఆహారంలో చేర్చుకోవడం వల్ల రక్తహీనతను సమర్థవంతంగా తగ్గించవచ్చు. అంతేకాకుండా, ఇది శరీర ఉష్ణోగ్రతను సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది.



### మటన్ బోటి..


మటన్ బోటి అంటే మేక పేగులు, వివిధ పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. ఇందులో విటమిన్ ఎ, బి12, డి, ఇ, కె వంటి ముఖ్యమైన విటమిన్లు ఉంటాయి. మటన్ బోటిని ఉడికించిన లేదా వేయించిన కూరగా తినడం వల్ల పేగు ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఇది జీర్ణవ్యవస్థకు ప్రయోజనం చేకూర్చడమే కాకుండా శరీర రోగనిరోధక శక్తిని కూడా పెంచుతుంది.





### మటన్ బోన్ సూప్..

మేక ఎముకలతో తయారు చేసిన సూప్ అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఈ సూప్ తాగడం వల్ల ఇన్ఫెక్షన్లు తగ్గుతాయి. జలుబు లేదా ఎముక బలహీనత వంటి సమస్యలతో బాధపడేవారు మటన్ బోన్ సూప్ తాగితే మంచి వెంటనే ఉపశమనం పొందవచ్చు. ఇది రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచడంలో, ఎముకలను బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. అలాగే రోగనిరోధక శక్తిని కూడా పెంచుతుంది.







### మేక తల:




మేక తలలో కొవ్వు అధికంగా ఉన్నప్పటికీ, ఇందులో ఐరన్, ప్రోటీన్లు పుష్కలంగా ఉంటాయి. దీనిని సాధారణంగా వేయించి, ముక్కలుగా చేసి, చపాతీ లేదా అన్నంతో తింటారు. ఎర్ర మాంసం ఇష్టపడని వారికి ఇది మంచి ప్రత్యామ్నాయంగా ఉంటుంది. మేక తల కూర తినడం వల్ల శరీరం బలపడుతుంది. అలాగే మన శరీరానికి అవసరమైన శక్తి లభిస్తుంది.

Stock Market

పసిడి ప్రియులకు షాక్..

# పెరిగిన బంగారం ధర



మహిళలకు బంగారం (Gold) అంటే ఎంతో ఇష్టం. ఇక ఈ పసిడి కేవలం అలంకరణకే కాకుండా, ఆర్థికంగా కూడా ఎంతో భరోసా ఉంటుంది. ఆపద సమయాల్లో ఈ పసిడినే ఆదుకుంటుంది. అందుకే బంగారాన్ని కొనేందుకు చాలా మంది ఆసక్తి చూపిస్తుంటారు. ఇదే సమయంలో రోజూ బంగారం ధరల గురించి తెలుసుకునేందుకు ఆసక్తిగా ఉంటారు. ఇటీవల పసిడి ధర పెరుగుతూ వస్తుంది. ఇవాళ(శనివారం) కూడా పది గ్రాములపై దాదాపు రెండు వేలు పెరిగింది. మరి.. ఇవాళ బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో ఇప్పుడు చూద్దా...

ఈ రోజు (ఫిబ్రవరి 14) ఉదయం 11.00 గంటల సమయానికి హైదరాబాద్ నగరంలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,970 పెరిగి.. రూ.1,57,750కి చేరింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1800 పెరిగి.. రూ.1,44,600కి చేరింది. అలానే 18 క్యారెట్ల పది గ్రాముల ధరపై రూ.1470 పెరిగి.. రూ.1,18,310కి పెరిగింది.

అలానే భాగ్యనగరంలో కిలో వెండి ధరల్లో ఎలాంటి మార్పులు జరగలేదు. ప్రస్తుతం వెండి ధర రూ.2,80,000 ఉంది. ఇక, దేశ రాజధాని ఢిల్లీలో(ఐవశ్రీష్టఱ) 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి రేటు రూ.1970 పెరిగి... రూ.1,57,900కి చేరింది. అలానే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర.. రూ.1800 పెరిగి.. రూ.1,44,750కి చేరుకుంది. ఇక, 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1470 పెరిగి.. రూ.1,44,750కి చేరింది. ప్రస్తుతం కిలో వెండి ధర రూ.2,80,000 ఉంది.

ట్రెండింగ్‌లోకి 'డొమైన్ నేమ్'..

# రూ.కోట్లు కురిపించిన పేర్లు!




**వెబ్‌సైట్‌లను యాక్సెస్ చేయడానికి ఉపయోగించే డొమైన్ నేమ్ ఇప్పుడు ట్రెండింగ్‌గా మారింది. 30 ఏళ్ల క్రితం రూ.300 పెట్టుబడితో కొనుగోలు చేసిన ఒక డొమైన్ ఇప్పుడు రూ.634 కోట్లు పలికిందన్న వార్త సంచలనంగా మారింది. గతంలోనూ ఇలాంటి సందర్భాలు ఉన్నాయి.**

మలేసియాకు చెందిన వ్యాపారవేత్త అరిసాన్ ఇస్మాయిల్ AI.com డొమైన్‌ను క్రిప్టో.కామ్ సీఈఓ 70 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేశారు. అంటే సుమారు రూ.634 కోట్లు. ఈ డీల్ ఏప్రిల్ 2025లోనే జరిగింది. అయితే దీనిని సూపర్ బౌల్ ఎల్ఎక్స్ (అమెరికన్ ఫుట్‌బాల్ గేమ్) సందర్భంగా రీలాంచ్ చేయడంతో తాజాగా ఈ ఒప్పందం వెలుగులోకి వచ్చింది. అయితే ఇస్మాయిల్ డొమైన్‌ను కొనుగోలు చేసిన విషయంలో భిన్నమైన వాదనలు వినిపిస్తున్నాయి. ఇస్మాయిల్ 1993లో 10 ఏళ్ల వయసులో ఉన్నప్పుడు రూ.300తో కొనుగోలు చేసినట్లు కొన్ని కథనాలు పేర్కొనగా, 2021లో డొమైన్ బ్రోకరేజ్ సైట్ ుాఔ.ఓశీఎ నుంచి ఇస్మాయిల్ ఈ డొమైన్‌ను కొన్నట్టు మరికొన్ని కథనాలు రాసుకొచ్చాయి. అయితే అప్పుడు అతడు ఎంత మొత్తం వెచ్చించాడన్న దానిపై మాత్రం స్పష్టత లేదు. అంతకుముందు దాని యజమాని ఫ్యూచర్ మీడియా ఆర్కిటెక్ట్స్ అని, అది డొమైన్ నేమ్స్ హోల్డింగ్ కంపెనీ అని వెల్లడించాయి. గతంలోనూ పలు డొమైన్ నేమ్స్ భారీ ధర పలికాయి.

**కార్స్.కామ్..** 872 మిలియన్ డాలర్లు అత్యంత విలువైన డొమైన్ నేమ్‌గా దీనికి పేరుంది. తొలుత ఇది క్లాసిఫైడ్ వెంచర్స్ చేతిలో ఉండగా.. 2016లో కార్ డీలర్ రివ్యూ వెబ్‌సైట్ డీలర్ రేటర్ కొనుగోలు చేసింది.

**బిజినెస్.కామ్..**
**345 మిలియన్ డాలర్లు**
బిజినెస్.కామ్ 2007లో 2 మిలియన్ డాలర్లకు అమ్ముడైంది. అయితే ఆ సమయంలో దాని స్టాక్స్ 345 మిలియన్ డాలర్లు పలికాయి. దాంతో అదికూడా అత్యంత విలువైన డొమైన్లలో ఒకటిగా నిలిచింది. వ్యాపారాన్ని ఎలా ప్రారంభించాలనే టిప్స్‌ను ఈ వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చు.

**లాస్‌వెగాస్.కామ్..**
**90 మిలియన్ డాలర్లు**
పర్యాటక రంగంలో లొకేషన్ ఆధారిత డొమైన్లు ఎంత కీలకమో ఇది వెల్లడి చేస్తోంది. దీనిని 90 మిలియన్ డాలర్లకు లాస్‌వెగాస్ కన్వెన్షన్ అండ్ విజిటర్స్ అథారిటీ కొనుగోలు చేసింది.

కార్ ఇన్సూరెన్స్ ఇండస్ట్రీలో కీలకమైన కార్‌ఇన్సూరెన్స్.కామ్ 49.7 మిలియన్ డాలర్లకు, సరసమైన ధరల్లో ఇన్సూరెన్స్ ప్లాన్ల గురించి చిట్కాలు అందించే ఇన్సూరెన్స్.కామ్ 35.6 మిలియన్ డాలర్లకు అమ్ముడయ్యాయి. ఇలా ఒక పేరుతో రూ.కోట్లు తెచ్చిపెట్టిన డొమైన్లు చాలానే ఉన్నాయి. భవిష్యత్తును ముందుగానే అంచనా వేసి రిజిస్టర్ చేసుకున్న వారిని కోటీశ్వరులుగా మార్చాయి.

## మీకూ తల వెనుక భాగంలో తరచూ నొప్పి వస్తుందా? జాగ్రత్త..

తలనొప్పి సర్వసాధారణం. కొన్నిసార్లు నొప్పి తల ముందు భాగం మధ్యలో, కొన్నిసార్లు మొత్తం తలలో, ఇంకొన్ని సందర్భాల్లో తల వెనుక భాగంలో ఇలా రకరకాలుగా ఇబ్బంది పెడుతూ ఉంటుంది. ఈ తలనొప్పి సాధారణంగా మైగ్రేన్, నిద్ర లేకపోవడం, పాత గాయాలు, మానసిక ఒత్తిడి వంటి అనేక కారణాల వల్ల వస్తుంది. కానీ ఇలా రకరకాలుగా కాకుండా ఎల్లప్పుడూ తల వెనుక భాగంలో సంభవిస్తే అది అధిక రక్తపోటు ( హై బీపీ) కారణం కావచ్చని నిపుణులు అంటున్నారు. కాబట్టి అధిక రక్తపోటు, తలనొప్పి మధ్య సంబంధం ఏమిటి? ఇలా ఎందుకు జరుగుతుంది? దానిని ఎలా గుర్తించాలి? వంటి వివరాలు ఇక్కడ తెలుసుకుందాం..

ఢిల్లీలోని రాజీవ్ గాంధీ హాస్పిటల్‌లోని కార్డియాలజీ విభాగం డాక్టర్ అజిత్ జైన్ దీని గురించి మాట్లాడుతూ.. ఎవరికైనా ఒకటి లేదా రెండుసార్లు అధిక రక్తపోటు సమస్య తలెత్తితే అది తల వెనుక భాగంలో నొప్పిని కలిగించదు. కానీ రక్తపోటు 180/120 ఎఎంస్త్ర కంటే ఎక్కువగా పెరిగితే ఖచ్చితంగా తలనొప్పికి కారణమవుతుంది. ఈ పరిస్థితిని వైద్య అత్యవసర పరిస్థితిగా పరిగణించాలి. రోగిని వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందించాలి. కొన్ని సందర్భాల్లో రక్తపోటులో స్వల్ప పెరుగుదల కూడా తల వెనుక భాగంలో నొప్పిని కలిగిస్తుంది.

**అధిక రక్తపోటు వల్ల కలిగే తలనొప్పి ఎలా ఉంటుంది?**
తల వెనుక భాగంలో నొప్పి, భారంగా ఉంటుంది.



తలనొప్పితో పాటు అస్పష్టమైన చూపు కూడా ఉంటుంది. తలతిరగడం వాంతులు

**తల వెనుక భాగంలో నొప్పికి కారణమేమిటి?**

సాధారణంగా రక్తపోటు పెరిగినప్పుడు.. అది మెదడులోని రక్త నాళాలపై ఒత్తిడి తెస్తుంది. దీనివల్ల తలనొప్పి వస్తుంది. చాలా సందర్భాలలో తల వెనుక భాగంలో తరచుగా నొప్పి వస్తుంది. కానీ చాలా సందర్భాలలో తల నొప్పి ఉండకపోవచ్చు. అధిక రక్తపోటు లక్షణాలను సులభంగా గుర్తించడంలో విఫలం చెందడం వల్ల సమస్య తీవ్రతరం అవుతుంది. కానీ ఇలా విస్మరిండం అంత మంచిది కాదు. తల వెనుక భాగంలో నొప్పి ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం.

Stress Affects

# లైఫ్‌లో స్ట్రెస్ ఫీలవుతున్నారా?

ఇలా చేస్తే ఫుల్‌గా రిలాక్స్ అయిపోవచ్చు




### మంచి నీళ్ళు ఇలా తాగండి:



ఉదయం లేవగానే మంచి నీళ్ళను స్పీడ్‌గా తాగకండి. నీటిని నెమ్మదిగా ఆస్వాదిస్తూ తాగడం వలన పని ఒత్తిడి తగ్గి కొత్త పనుల గురించి ఆలోచించేలా చేస్తుంది. అంతేకాదు, మీ శరీరం కూడా రిలాక్స్ అవుతుంది.

### ఫోన్ అస్సలు చూడకండి...



**ఉదయం నిద్రలేవగానే ఫోన్ అసలు అస్సలు చూడకండి, దీని వలన ఆలోచనలు మారే అవకాశం ఉంది. నిద్ర నుంచి మేల్కొగానే కళ్ళు మూసుకుని ఐదు నిమిషాలు ఎవరితో మాట్లాడకుండా ఉండండి. దీని వలన మెదడు పని తీరు కూడా మెరుగుపడుతుంది.**

### పాటలు వినడం:

ఖాళీ సమయంలో మీతో మీరు గడపండి. ఆ సమయంలో నచ్చిన పాటలను పాడుతూ ఉండండి. వీటిని హమ్ చేసినప్పుడు మీ మైండ్ డైవర్ట్ అవుతుంది. అలాగే పడుకునే ముందు ఈ రోజు చేసిన విషయాల్లో ఒక దాని గురించి తలచుకుని పడుకోండి.

### సెల్ఫ్ లవ్:

ఎవరో మీ వైపు చూడాలని, మీతో మాట్లాడాలని, మిమ్మల్ని ఇష్ట పడాలని అనుకోవద్దు. మిమల్ని మీరే ప్రేమించుకోవాలి. అప్పుడే మీ మీద మీకు నమ్మకం, ఆత్మ విశ్వాసం పెరుగుతాయి. ప్రతి మనిషి జీవితంలో సెల్ఫ్ లవ్ చాలా ముఖ్యం.



### ఏకాగ్రత:

మీరు ఏదైనా పని చేసేటప్పుడు ఆ పని మీదే ధ్యాస పెట్టాలి. వేరే వాటి గురించి ఆలోచించవద్దు. ఇలా చేస్తే పనులు పెండింగ్ లో పడతాయి. పనీ విషయంలో ఏకాగ్రత చాలా ముఖ్యం.ఖ

నినాదం
నిఖార్సైన జర్నలిజం
ఉమ్మడి హైదరాబాద్-రంగారెడ్డి-మెదక్
ఆదివారం, తెలంగాణ
15 ఫిబ్రవరి 2026
www.ninadam.in

## వాణిశ్రీ మధుసూదన్ యాదవ్‌కు కేటీఆర్ అభినందనలు



**కొడంగల్, ఫిబ్రవరి 14(నినాదం) :** మున్సిపల్ ఎన్నికల్లో రెండో వార్డు నుంచి బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి ఆర్ వాణీశ్రీ విజయం సాధించడంతో బిఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అభినందించారు. శనివారం హైదరాబాద్ లోని కెటిఆర్ తన నివాసంలో వాణిశ్రీ మధుసూదన్ యాదవ్ లకు శాలువా కప్పి అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, ఎన్నికల ఇంఛార్జి గట్టు రాంచందర్ రావు, పార్టీ నాయకులు భీం లు, మహిపాల్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## అడ్వకేట్ మహమ్మద్ ఖదీర్ దారుణ హత్య



**రాజేంద్రనగర్ ఫిబ్రవరి 14 (నినాదం) :** అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ సులేమాన్ నగర్ లో అడ్వకేట్ మహమ్మద్ ఖదీర్‌ను కత్తులతో దారుణంగా హత్య చేశారు. శనివారం పట్టపగలే తన ఆఫీసులో ఒంటరిగా ఉన్న సమయంలో అక్కడికి వచ్చిన దుండగులు ఒక్కసారిగా దాడి చేసి పలుమార్లు కత్తులతో దాడి చేయడంతో ఖదీర్ అక్కడికక్కడే మృతి చెందాడు. దాడి అనంతరం నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే అత్తాపూర్ పోలీసులు సంఘటన స్థలానికి క్లూస్ టీమ్ తో చేరుకుని ఆధారాలు సేకరించారు. ఏసిపి శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం సులేమాన్ నగర్ లో నివాసం ఉంటున్న మహమ్మద్ ఖదీర్ 42 ఆన్లైన్ సేవా కేంద్రాన్ని నిర్వహించడంతోపాటు న్యాయవాద వృత్తిని కొనసాగిస్తున్నారని ఖదీర్ ఇటీవల రెండో వివాహం చేసుకొని మొదటి భార్యను ఇబ్బంది పెడుతున్నాడని దీంతో ఆమె సోదరులు సొంత బామ్మర్దులు శనివారం మధ్యాహ్నం ఆన్లైన్ సేవ కేంద్రంలో హత్య చేశారు పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని ఉస్మానియా మెచ్యూరికే తరలించారు. అంతకుల కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలియజేశారు.

### కూన శ్రీశైలం గౌడ్‌ను మర్యాదపూర్వకంగా
## కలిసిన ఎన్నికైన కాలనీలా అధ్యక్షులు



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 14 (నినాదం) :** కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ను సూరారం డివిజన్ లోని కృష్ణా నగర్, ఇందిరానగర్ కాలనీల నుండి నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు బషీర్, సాజిద్ వారి కార్యవర్గం సభ్యులు శ్రీశైలం గౌడ్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు తమ కాలనీలలో గల సమస్యలను కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తెచ్చారు. కాలనీలలో నెలకొన్న సమస్యలను సాధ్యమైనంత తొందరలో పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కృష్ణానగర్, ఇందిరా గాంధీ నగర్ కాలనీ వాసులతో పాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## బీజేపీ కౌన్సిలర్లకు అభినందనల వెల్లువ



**వికారాబాద్, ఫిబ్రవరి 14(నినాదం):** మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ తరపున వికారాబాద్ మున్సిపాలిటీకి సంబంధించిన కౌన్సిలర్లుగా విజయం సాధించిన వారిని శనివారం పార్టీ నాయకులు అభినందించారు. బిజెపి అండతో ఎన్నికల బరిలో నిలిచి ఓటర్లను ప్రసన్నం చేసుకుని విజయడంఖా మరోగించడం సాటి నాయకులకు స్ఫూర్తి నిచ్చిందని వారన్నారు. ఈ సందర్భంగా 24 వార్డు నుండి విజయం సాధించిన రుచిత సాయిచరణ్ రెడ్డిని, 28 వ వార్డు నుండి విజయం సాధించిన లావణ్య సురేందర్ లను పూలమా లలతో శాలువాలతో ఘనంగా సన్మానించా రు. ఈ కార్యక్రమంలో నవాబుపేట బీజేపీ మండల అధ్యక్షుడు చంద్ర కాంత్, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, వి హెచ్ పి నాయకుడు ప్రశాంత్, కార్యదర్శి మహేందర్, మాజీ కార్యదర్శి అశోక్, నాయకులు నందకిశోర్, స్థానిక నాయకులు సాయి, వెంకట్, సాకెత్, తదితరులు పాల్గొన్నారు.



## మహాశివరాత్రి సందర్భంగా ప్రజావాణి రద్దు

### మేడ్చల్ కలెక్టర్: మను చౌదరి



**మేడ్చల్ మల్కాజిగిరి, ఫిబ్రవరి 14 (నినాదం):** మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా లోని వివిధ శాఖల అధికారులు కీసరగుట్ట లోని శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో విధులు నిర్వర్తిస్తున్నందున తేది 16-02-2026 సోమవారం జరగవలసిన "ప్రజావాణి" కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి విషయాన్ని జిల్లా ప్రజలు గమనించి సహకరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ పత్రికా ప్రకటనలో తెలిపారు.

### విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలతో విద్యార్థులలో సృజనాత్మకతను,
# పరిశోధనా దృక్పథాన్ని పెంపొందిస్తాయి

### బిఆర్ఎస్ఎల్పీ విప్, ఎమ్మెల్యే శ్రీ కేపీ వివేకానంద్

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 14 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దూమ్ నగర్ లోని శ్రీ సాయి విద్యనికేతన్ స్కూల్‌లో నిర్వహించిన విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన కార్యక్రమాన్ని( సైన్స్ ఫెయిర్) బిఆర్ఎస్ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులచే తయారు చేయించిన పలు నమూనాలు వాటి పని విధానాలను పరిశీలించి విద్యార్థుల ప్రతిభను అభినందించారు. విద్యార్థులు రూపొందించిన సైన్స్ ప్రాజెక్టులు, సాంకేతిక ఆవిష్కరణలు, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన నమూనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే సైన్స్ పై ఆసక్తి పెంపొందించుకోవడం ఎంతో అవసరమని అన్నారు. విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలతో విద్యార్థులలో సృజనాత్మకతను, పరిశోధనా దృక్పథాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. పాఠశాల యాజ మాన్యం, ఉపాధ్యాయులను అభినందిస్తూ విజ్ఞాన శాస్త్ర అభివృద్ధి భవిష్యత్ పురోభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. విద్యార్థులకు విజ్ఞాన శాస్త్రం పై అభిరుచి పెంపొందించేలా ప్రోత్సహించాలని పాఠశాల యాజమాన్యానికి అధ్యాపక బృందానికి సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కె.జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్రా అశోక్, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు బాబు గౌడ్, అజమ్, బ్రహ్మానంద చారి, ముంతాజ్ అలీ, నాగరాజ్, చంద్రశేఖర్, రాములు, ఖాదర్, గిరి, షాష పాఠశాల ప్రిన్సిపాల్ ఆంజనేయులు, గడ్డమీది బాలరాజు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.





## నా మద్దతు బిఆర్ఎస్‌కే అక్కమ్మ



**వికారాబాద్, ఫిబ్రవరి 14(నినాదం):** ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు శుక్రవారం జరిగిన విషయం విధితమే. జిల్లా పరిధిలోని పరిగి మున్సిపాలిటీకి సంబంధించిన ఫలితాల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి 8 వార్డులు విజయాన్ని వరించిగా ప్రతిపక్ష పార్టీ బిఆర్ ఎస్ కు కూడా 8 వార్డులు వరించాయి. ఇద్దరు స్వాతంత్ర అభ్యర్థులు విజయం సాధించడంతో వీరు ప్రధానంగా నిలిచారు. దీంతో ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద హైడ్రామా నడిచింది. పోలీసుల జోక్యంతో సద్దుమనిగింది. అయితే స్వాతంత్ర అభ్యర్థి అక్కమ్మ ను బి ఆర్ ఎస్ నాయకులు కిడ్నాప్ చేశారని అక్కమ్మ కుమారుడు బాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. ఈ నేపథ్యంలో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్ రెడ్డి నివాసనికి చేరుకున్న పోలీసులకు అక్కమ్మ సమాధానం విస్తూపోయేలా చేసింది. తాను ఇష్టపూర్వకంగా బి ఆర్ ఎస్ కు మద్దతు తెలిపినట్లు తేల్చి చెప్పిందంతో పోలీసులు వేనుదిరిగారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల వత్తిడి కారణంగా తన తల్లిని కిడ్నాప్ చేశారని అక్కమ్మ కుమారుడు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు అంగీకరించడంతో డ్యా మీట్ కథ అడ్డం తిరిగింది అన్న ఛందంగా అక్కమ్మ సమాధానం మారింది. దీంతో కాంగ్రెస్ నాయకులు సద్దుమనిగారు.

## ఘనంగా వైజ్ఞానిక ప్రదర్శన



**అల్వాల్, ఫిబ్రవరి 14( నినాదం) :** అల్వాల్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన ఘనంగా నిర్వహించారు. అగస్త్య ఫౌండేషన్. భారతి ఫౌండేషన్ ల సౌజన్యంతో వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారని ప్రధానోపాధ్యాయురాలు శకుంతల వెల్లడించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయురాలు సునీత, హారతి, మేరీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

### ఏడుపాయల మహాశివరాత్రి
## జాతరకు ఏర్పాట్లు..

### మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నాగేష్



**కొల్చారం, ఫిబ్రవరి 12 (నినాదం) :** మహా శివరాత్రి సందర్భంగా మెదక్ జిల్లా ఏడుపాయలలో ఫిబ్రవరి 15 నుండి 17 వరకు జరిగే వనజాతర ఏర్పాట్లను మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ గురువారం పరిశీలించారు. ఆలయం ముందు నది పాయలో శివుడిని ఏర్పాటు చేసే ప్రాంతం, లడ్డు పులిహోర ప్రసాద విక్రయ కేంద్రాలను తనిఖీ చేశారు. సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఆలయ ఈఓ వీరేశం మీడియాతో మాట్లాడుతూ, ఈ మహాశివరాత్రి జాతరకు తెలంగాణ ప్రాంతమే కాకుండా వివిధ రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వస్తారని అలాగే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్ ఉన్నారు.

## పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అండగా ఉంటా

### బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 14 (నినాదం) :** ఎముకమజ్జ మార్పిడి చికిత్స (దీశీఅవ మీుతీతీశీష ఎతీఋఅంజూశ్రీఋఅ్ఞఅశీఅ) పొందుతున్న రాజీవ్ గాంధీ నగర్, బాచుపల్లి నివాసి బి.ఆనంద్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకము ద్వారా మంజూరైన రూ. 3.25 లక్షల ఎల్ఓసి చెక్కును శని వారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన పేదల ఆరోగ్య పరిరక్షణకు అండగా ఉంటానని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన చికిత్స కోసం ఎదురు చూసేవారు ఎల్ఓసి విధానాన్ని దరఖాస్తు చేసుకొని చికిత్స పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, పార్టీ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, మాజీ కోఆప్షన్ సభ్యుడు సతీష్, మాజీ కార్పొరేటర్లు రాఘవేంద్ర రావు, సుజాత, శెనిగల ప్రమీల యాదవ్, పార్టీ నాయకులు సాంబశివ రెడ్డి, ప్రవీణ్ గౌడ్, దుండిగల్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఏడుపాయల జాతరకు భారీ పోలీసు బందోబస్తు

**ఏడుపాయల జాతరలో సీసీటీవీ నిఘా, కంట్రోల్ రూమ్ ఏర్పాటు**

**క్యూలైన్లు, పార్కింగ్ నిబంధనలు పాటించాలి.**

**రాత్రంతా ఫుట్ పెట్రోలింగ్, మఫ్టీ పోలీసుల నిఘా**


**భక్తులు పోలీసుల సూచనలు పాటించాలి**

**మెదక్ ఎస్పీ. డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్**



**కొల్చారం ఫిబ్రవరి 14 (నినాదం) :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ నెల 15 నుండి 17 వరకు మూడు రోజుల పాటు జరుగనున్న ఏడుపాయల వనదుర్గ మాత జాతరకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్ తెలిపారు. జాతర ప్రాంగణం మొత్తం సీసీటీవీ కెమెరాల నిఘాలో ఉంచడంతో పాటు, భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. భక్తులు ప్రశాంత వాతావరణంలో దర్శనం చేసుకుని వెళ్లేలా అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. భక్తులు అనుమానాస్పద వస్తువులను తాకవద్దని, పోలీసుల సూచించిన ప్రాంతాల్లోనే వాహనాలను పార్క్ చేయాలని సూచించారు. క్యూ లైన్లు తప్పనిసరిగా పాటించాలని, బారికేడ్లు దాటి ముందుకు రావద్దని, చిన్న పిల్లలు, వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా సమీప పోలీసు సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. విలువైన వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవాలని, గొడవలు లేదా అవాంఛనీయ ఘటనలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మహిళల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ షీ టీమ్స్, మహిళా పోలీసు సిబ్బంది, మఫ్టీ పోలీసులను మోహరించినట్లు తెలిపారు. రాత్రి వేళల్లో ఫుట్ పెట్రోలింగ్, మఫ్టీ పార్టీలు, క్యూఆర్‌టీ టీమ్స్ ద్వారా నిరంతర నిఘా కొనసాగుతుందని చెప్పారు. ఈ బందోబస్తులో ఒక అదనపు ఎస్పీ, 4 డీఎస్పీలు, 19 సీఐలు, 66 ఎస్ఐలు, 150 ఏఎస్ఐలు/హెడ్ కానిస్టేబుళ్లు, 220 కానిస్టేబుళ్లు, 120 మహిళా పోలీసులు, 266 హోంగార్డులు సహా సుమారు 900 మంది అధికారులు, సిబ్బంది విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు పోలీసుల సూచనలు పాటిస్తూ సహకరించి మహాశివరాత్రి జాతరను శాంతియుతంగా నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ మహేందర్, డియస్పి లు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, రంగా నాయక్, సీఐ లు, ఎసై లు సిబ్బంది ఉన్నారు.






## పాపాయ్య కుంటలోకి మురికి నీరు
## కలవకుండా ఎస్ఎన్‌డిపిలో కలపాలని నిరసన

**తురక చెరువు నుంచి పాపాయి**

**కుంటలోకి మురికి నీరు వదలరాదు**



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 14 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని పాపయ్య కుంట నుండి సిరి బాలాజీ దాకా మురికి నీటిని మళ్లించుటకు రెండు కోట్ల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు తురక చెరువు నుంచి బండారు లేఔట్ ఎస్ ఎన్ డి పి కి డైవర్ట్ చేయాలి. పాపాయ్య కుంటను 2021 ముందు ఉన్న విధంగా మంచినీటి చెరువుగా తీర్చిదిద్దా లని కోరుతూ ప్లే కార్డ్స్ ద్వారా నిరసన ప్రదర్శన చేపట్టారు. పాపయ్య కుంటలో తక్షణమే గుర్రపు డెక్కను తొలగించాలని కోరారు. మురికి నీరు చెరువులలో కల్వ కుండ శాశ్వత ప్రాతిపదికన చర్యలు చేప ట్టాలని డిమాండ్ చేస్తూ అధికారులకు, ప్రభుత్వానికి విషయం అర్థమయ్యే విధంగా నిరసన కార్యక్రమం ఆకుల సతీష్, అల్లాడి మహేష్ ఆధ్వర్యంలో కాలనీ ప్రజలతో కలిసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సంక్షేమ సంఘాలు కాలనీల అభివృద్ధికి వారదులు





### బీఆర్ఎస్ఎల్పీ విప్,
### కేపీ.ఎమ్మెల్యే వివేకానంద


**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 14 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 129 సూరారం డివిజన్ శ్రీ కృష్ణ నగర్ నూతన సంక్షేమ సంఘం నాయ కులు, సభ్యులు బీఆర్ఎస్ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద ను మర్యాద పూర్వకంగా కలిశా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన కమిటీ సభ్యులను అభి నందిస్తూ, కాలనీల అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర ఎంతో కీలకమని, కాలనీ సమస్యలను పరిష్కరించడం లో అవి వారధుల్లా పనిచేస్తాయని పేర్కొన్నారు. కాలనీ అభివృద్ధికి ఒకరికి ఒకరి పరస్పర సహకారం ఎంతో అవసరమని తెలిపారు. ప్రజల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని, కాలనీ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. నూతన కమిటీ ప్రజలకు సేవలందిస్తూ ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడు బషీరుద్దీన్, కాలనీ వాసులు ఖలీముద్దీన్, శ్రీనివాస్, మానిక్యం, కృష్ణ రెడ్డి, నాగరాజు యాదవ్, యాసీన్, సంధ్య రాణి, అఖిల, షంషాద్ బేగం, తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా శ్రీ ఉమా
## చంద్రమౌళీశ్వర స్వామి కళ్యాణం



**అల్వాల్, ఫిబ్రవరి 14( నినాదం) :** శ్రీ ఉమా చంద్రమౌళీశ్వర స్వామి దేవాలయం దేవుని అల్వాల్లో మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తు న్నారు. ఈరోజు స్వామివారి కల్యాణము కన్నుల పండుగ నిర్వహించారు. నిర్వాహకుల కుటుంబ సమేతంగా హాజరై స్వామివారికి పట్టు వస్త్రాలు అందజేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, శశిధర్ పంతులు, మురళి పంతులు, శ్రీధర్ పంతులు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో 29 సంవత్సరాలు



**అల్వాల్ ఫిబ్రవరి11 నినాదం) :** అలంకారాలకు నిలయం ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయం. ఆనంద్ బాగ్ చౌరస్తాలోని దేవాదాయ ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలోని శ్రీలక్ష్మీ వేంకటేశ్వర ఆలయంలో మూలవిరాట్ స్వామివారికి పువ్వులమా లలతో అద్భుతంగా అలంకరించిన ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణ చార్యులు. రెండవ శనివారం సెలవు దినం కావడంతో ఆలయానికి ఉదయం నుండే భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భం గా ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణ చార్యులు మాట్లాడుతూ స్వామివారి అనుగ్రహంతో శ్రీవారి సేవలో శనివారంతో 29 సంవత్సరాలు పూర్తి అయినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు.

## గడ్డి మందు తాగినవారిని 45 గంటల్లోపు ఆసుపత్రికి తీసుకువస్తే బతికించవచ్చు

### -మెడికవర్ నెఫ్రాలజిస్టు రాంచందర్




**పెద్దపల్లి రూరల్,ఫిబ్రవరి 14 (నినాదం):** పారాకుట్ గడ్డిమందు తాగిన వారిని 45 గంటల్లోపు ఆసుపత్రికి తీసుకురాగలిగితే వారిని బతికించే అవకాశం ఎక్కువగా ఉంటుందని, కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి నెఫ్రాలజిస్టు డా.రాంచందర్ అన్నారు. శనివారం పెద్దపల్లి పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఎక్కువగా ఎండోసల్ఫాన్ మందు తీసుకునే వారని దానికి విరుగుడు ఉండడంతో దాదాపుగా అందరిని కాపాడగలిగామన్నారు. ఇటీవల ఆత్మహత్యలన్నీ గడ్డి మందుతోనే జరుగుతున్నాయన్నారు. విరుగుడు లేకపోవడం వల్ల చనిపోయే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు.కానీ గడ్డి మందు తాగిన వారిని 4 నుంచి 5 గంటల్లోపు ఆసుపత్రికి తీసుకురాగలిగితే,ఏయే సమయంలో ఏ ట్రీట్‌మెంట్ ఇవ్వాలి, ఏ మందులు ఇవ్వాలనేది సరిఐయెన సమయంలో ఇచ్చి ఐదారు దశల్లో చికిత్స అందిస్తూ బ్రతికించగలుగుతున్నామని తెలిపారు.ఇదే 56 సంవత్సరాల క్రితం గడ్డి మందు తాగితే 100 శాతం చనిపోయే పరిస్థితి నుంచి 25 శాతం బతికించే పరిస్థితికి తీసుకువచ్చామన్నారు.ఇప్పటి వరకు మెడికవర్‌లో గడ్డి మందు తాగిన 200 మంది షెపెంట్లను ట్రీట్ చేసి 52 మంది దాకా బతికించ గలిగామని వెల్లడించారు.స్పెషల్ ఫిల్టర్లు, అధునాతన చికిత్స సహాయంతో ఇది సాధ్యపడుతుందన్నారు.గడ్డిమందు తాగిన పేషెంట్‌ను తరలించేటప్పుడు ఆక్సిజన్‌ను పెట్టకూడదని తెలిపారు. ఆక్సిజన్‌తో లంగ్స్‌లోకి వెళ్లే ప్రమాదముందన్నారు.ఇక స్టోన్‌బెల్ట్‌గా పేరున్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రాంతాల్లో కిడ్నీల్లో రాళ్లు ఎక్కువగా వస్తాయన్నారు.ముఖ్యంగా షుగర్, బీపీ ఉన్న వాళ్లు స్టోన్స్‌ని సరిగా పట్టించుకోకపోవడం,కొంతమంది మామూలు నడుం నొప్పిగా భావించి పెయిన్ కిల్లర్స్ వాడడం అలవాటుగా మారిందని తెలిపారు.దీంతో కిడ్నీలు ఎక్కువగా డ్యామేజ్ అవుతున్నాయన్నారు.తగిన జాగ్రత్తలు తీసుకుంటే కిడ్నీ సమస్యల నుంచి బయటపడవచ్చని తెలిపారు.మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ విలేకరుల సమావేశంలో ఆసుపత్రి జనరల్ ఫిజీషియన్ డా.నాగరాజు, క్రిటికట్‌కేర్ నిపుణులు డాక్టర్ ఉపేందర్‌రెడ్డి,మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, దాసరి చంద్రశేఖర్, బొంగోని హరీష్,సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్

### శ్రీవాణి విద్యా సంస్థల అధినేత రేకులపల్లి శశాంక్

### జూనియర్ కళాశాలలో వార్షికోత్సవ సంబరాలు



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 14(నినాదం):** కష్టపడి చదివితేనే ఉ జ్వల భవిష్యత్తులో ఉన్న త స్థానాల్లో నిలుస్తారని శ్రీవాణి కళాశాల సెక్ర టరీ కరస్పాండెంట్ రే కులపల్లి శివశంకర్ విద్యార్థులకు పిలుపు నిచ్చారు. శనివారం సుల్తానాబాద్ మండ లం బొంతకుంటపల్లి లోని విజయ ఏసి ఫంక్షన్ హాల్ శ్రీవాణి జూనియర్ కళాశాల వార్షికోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రణాళిక బద్ధంగా చదివితేనే ఆశించిన ఫలితాలు సాధిస్తారని అని చెప్పారు. అనంతరం కళాశాల డైరెక్టర్ రేకులపల్లి సుష్మ మాట్లా డుతూ, ఇష్టపడి ఏకాగ్రతతో చదివి గత సంవత్సరం సాధించిన మార్కుల కన్నా ఎ క్కువ మార్కులు తీసుకురావాలని కోరారు.కళా శాల ప్రిన్సిపల్ బాలసాని శ్రీనివాస్ కళాశాల వి ద్యార్థులు సాధించిన మార్కులు వారు ఈ విద్యా సంవత్సరం వివిధ క్రీడా పోటీలలో సాధించిన విజయాలను వార్షిక నివేదిక లో సమర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిగ్రీ పీజీ ప్రిన్సిపల్ బండారి కమలాకర్ మాట్లాడుతూ క్రమశిక్షణతో ఉండి ఉన్నత స్థానాలకు ఎదగాలని చెప్పడం జ రిగింది. ఈ సంద ర్భంగా గత సంవత్సరం కళాశా ల టాపర్లుగా నిలవడంతో పాటు స్టేట్ ర్యాంక్ లు సాధించిన విద్యార్థులకు వార్షికోత్సవం సందర్భం గా నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలుగా ని లిచిన విద్యార్థులకు కళాశాల సెక్రటరీ రెస్పాండెం ట్ రేకులపల్లి శశాంక డైరెక్టర్ సుష్మ చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్ర మంలోఅధ్యాపక బృందంవిద్యార్థిని విద్యా ర్థులు పాల్గొన్నారు.

# అధికారుల అలసత్వం.. చీకట్లోనే ఆది ముక్తేశ్వరుడు

### -మహాశివరాత్రి వేళ నిర్లక్ష్యం?





**మహాదేవపూర్ ఫిబ్రవరి 14 ,(నినాదం):** దక్షిణ కాశీగా పేరుగాంచిన కాళేశ్వర క్షేత్రంలో కొలువై ఉన్న ఆదిముక్తీశ్వర స్వామి ఆలయానికి కనీసం శివరాత్రి వేళ సైతం అధికారులు పట్టించుకోక పోవడం విమర్శలకు తావిస్తోంది. ఆది ముక్తేశ్వర ఆలయం మహాశివరాత్రి పర్వ దినాన చీకట్లో మగ్గడం భక్తులను తీవ్రంగా కలిచివేస్తోంది. సంవత్సరంలో అత్యంత పవిత్రమైన శివరాత్రి వేళ భక్తజన సమూహంతో కళకళలాడాల్సిన ఈ ఆలయం కనీస విద్యుత్ వెలుగులు లేక అంధకారంలో ఉండడం పట్ల భక్తు లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ఒకే పానవట్టంపై జోడు లింగాలు విశేష క్షేత్రం**

కాళేశ్వరం క్షేత్రంలో ఒకే పానవట్టంపై జోడు లింగాలు ఉండటం ప్రత్యేకత అదే ప్రాంతంలో కాలుడు-యముడు ఆలయ సమీపంలో ఉన్న ఆది ముక్తేశ్వరుడికి శివ రాత్రి రోజున సరైన ఏర్పాట్లు లేకపోవడం భక్తుల మనోభావాలను దెబ్బతీస్తోంది. మహా పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన ఈ దేవాలయాన్ని ఇంత నిర్లక్ష్యంగా వదిలే యడం పలు విమర్శలకు తావిస్తోంది.

**కనీస లైటింగ్ సౌకర్యం కూడా లేకపోవడం బాధాకరం...**

మహాశివరాత్రి సందర్భంగా వేలాది మంది భక్తులు దర్శనార్థం వస్తారని తెలిసినా, ఆలయ ప్రాంగణంలో కనీస విద్యుత్ లైటింగ్ సదుపాయం కూడా కల్పించకపోవడం ఆశ్చర్యానికి గురిచే స్తోంది. చీకట్లోనే దర్శనం చేసుకోవాల్సి రావడం భక్తుల ఆవేదనకు కారణమైంది.

**భక్తుల డిమాండ్ తక్షణ చర్యలు తీసుకోండి**

భక్తుల మనోభావాలను గౌరవిస్తూ వెంట నే ఆది ముక్తేశ్వరాలయానికి సకల సదు పాయాలు కల్పించాలని స్థానికులు, భక్తులు అధికారులను కోరుతున్నారు. మహాశివరాత్రి వంటి పవిత్ర వేళలో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు.దేవాలయ వైభవం కాపాడటం అధికారుల బాధ్యతఢ భక్తుల విశ్వాసం నిలబెట్టడం సమాజ ధర్మం.

**మరుసటి రోజు కళ్యాణం**

శివరాత్రి పర్వదినాన శ్రీ కాళేశ్వర ముక్తే శ్వర స్వామికి ఆలయంలో కళ్యాణం నిర్వహించగా మరుసటి రోజు ఆనవా యితీ ప్రకారం ఆదిముక్తీశ్వర స్వామి ఆలయంలో సైతం ఎండోమెంట్ అధికా రులు కళ్యాణ కార్యక్రమం నిర్వహిస్తారు. కాళేశ్వర క్షేత్రంలో ఆదిముక్తీశ్వర స్వామి ఆలయం అతి పురాతనమైన పవిత్రమైన ఆలయం అధికారుల అశ్రద్ధ వల్ల ఆల యానికి కనీస సౌకర్యాలు కల్పించక పోగా శివరాత్రి పర్వదినాన సైతం ఆలయాన్ని అధికారులు పట్టించుకోక పోవడం పట్ల భక్తుల నుండి విమర్శలు వెల్లువెత్తుతుండటం గమనార్హం.

### ఘనంగా జిల్లాస్థాయి

## సీఎం కప్ అథ్లెటిక్స్ పోటీలు





**సుల్తానాబాద్, ఫిబ్రవరి 14 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేప ట్టిన సీఎం కప్ క్రీడా పోటీలు సుల్తానాబాద్ మం డల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మై దానంలో జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అ తిథులుగా పెద్దపల్లి జిల్లా డివైస్ ఓ అక్కపాక సు రేష్ మున్సిపల్ కమీషనర్ రమేష్, మండల విద్యా శాఖ అధికారి ఆరెపల్లి రాజయ్య, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్ హాజ రయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యువత శారీర కంగా దృఢంగా ఉండేందుకు క్రీడ లు ఎంతగానో దోహదపడతాయని, సీఎం కప్ ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రతిభకు మంచి వేదిక లభిస్తోందని పేర్కొ న్నారు. క్రీడలతో క్రమశిక్షణ, ఐ క్యత పెరుగుతాయని తెలిపారు.అథ్లెటిక్స్ లో 1 00 మీటర్, 200 మీటర్, లాంగ్ జంప్, వివిధ కే టగిరీలలో పోటీలు నిర్వహిం చారు. పెద్ద సంఖ్య లో క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. గెలుపొందిన క్రీడాకారులకు బహుమతు లు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పేట బాధ్యులు శోభారాణి, పెద్దపల్లి జిల్లా పేట అధ్యక్ష కార్యదర్శులు దాసరి రమేష్, వెల్పుల సురేందర్, మండల ఎస్‌జిఎఫ్ కార్యదర్శి తాండ్ర ప్రణయ్, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రసాద్, శ్రీవాణి, సరోజ,వెంకటేష్, విష్ణు, జావిద్, మాధవి, వెంకటేష్, అజయ్, కుమార్,రాజేందర్, సత్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

### మహాశివరాత్రికి

## భారీ బందోబస్తు : ఎస్పీ జానకి షర్మిల



**నిర్మల్ ప్రతినిధి, ఫిబ్రవరి 14.(నినాదం):** రేపు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరిం చుకొని జిల్లాలోని ముఖ్య మైన శివాలయా లలో భక్తులు భారీ సంఖ్యలో దర్శనార్థం తరలివచ్చే అవకాశం ఉన్నందున, జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విస్తృత భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తెలిపారు. జిల్లాలోని ప్రత్యే కంగా కదిలె పాపహరేశ్వర స్వామి దేవాల యం, బాబాపూర్ రాజరాజేశ్వర స్వామి దేవాలయం,బూరుగుపల్లి రాజరాజేశ్వర స్వామి దేవాలయం,దస్తురాబాద్ మండలం లోని శివాలయం, నిర్మల్ పట్టణంలోని వెంకటాద్రిపేట, శివకోటి మందిరం, నగరేశ్వర వాడతో పాటు జిల్లాలోని ఇంకా ఇతర ప్రధాన శివాలయాలకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొని పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయబడిందని లిజిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్‌లి తెలియ జేశారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటూ,మహిళలు మరియు వృద్ధుల కోసం ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేయడం,రద్దీ నియంత్రణకు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు,దేవాలయ పరిసరాల్లో నిరంతర పోలీస్ పహారా,సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ,వంటి చర్యలు అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తెలిపారు.

## కృష్ణవేణి పాఠశాల చిన్నారులకు అవార్డులు





**మంథని టౌన్ ఫిబ్రవరి 14 (నినాదం):** అక్షర్ హ్యాండ్ రైటింగ్ అకాడమీ సౌత్ ఇండియా బెస్ట్ హ్యాండ్ రైటింగ్ అవార్డ్ లను మంథని పట్టణంలోని కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు అందుకు న్నారు. శనివారం హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ ఎమ్ ఎల్ సి కోదండరాం, ఎడ్యుకేషనల్ కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళీ చేతులమీదుగా ఈ అవార్డులు ప్రధా నం చేశారు. అవార్డులు అందుకున్న విద్యా ర్థుల్లో టి. పూజ శ్రీ, హజీర ఫాతిమ, జే. కార్తీక, టి. ప్రణీత, జే. ఆరాధ్య, కే.ఆద్య ఉన్నారు. విద్యార్థులను యాజమాన్యం అభినందించారు.

### జోనల్ స్పోర్ట్స్ మీట్‌లో

## శ్రీచైతన్య విద్యార్థులు

### -అభినందించిన ప్రిన్సిపల్ మమతారెడ్డి




**సుల్తానాబాద్, ఫిబ్రవరి 14(నినాదం):** శ్రీచైతన్య జోనల్ స్థాయి క్రీడలలో సుల్తానాబాద్ మండల కేంద్రంలోని శ్రీచైతన్య విద్యార్థులు సత్తా చాటారు. శనివారం జోనల్ పరిధి లో 16 బ్రాంచు ల విద్యార్థులు పాలొనగా సుల్తానాబాద్ విద్యా ర్థులు వాలీబాల్ కోకో, కబడ్డీ, చెస్ , క్యారమ్,100, 400 మీటర్ల పరుగు పందెం ,త్రో బాల్ ,తదితర పో టీలలో పాల్గొని ప్రతిభ చూపారు. ప్రతిభను చాటి న విద్యార్థులను శ్రీ చైతన్య సంస్థల డైరెక్టర్ లు మ ల పాటి శ్రీధర్, శ్రీవిద్య, సెంట్రల్ అకాడమి క్ అండ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ సదాశివరెడ్డి, ఏజీఎం రా జు, కోఆర్డినేటర్ ప్రవీణ్, ప్రిన్సిపాల్ మమతా, వ్యా యమ గురువు అశ్విని తదితరులుఅభినందించారు.

## ముగిసిన శ్రీకృష్ణ అష్టాంగ యోగ శిక్షణ



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 14 (నినాదం):** పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండల కేంద్రంలో నిర్వహి స్తున్న శ్రీకృష్ణ అష్టాంగా యోగ శిక్షణ శిబిరం ముగిసింది. గత 11 రోజు లుగా ఉదయం, సాయంత్రం రెండు బ్యాచుల వా రీగా యోగ అభ్యాసకు లకు శ్రీకృష్ణ అష్టాంగ యో గ గురువు ఆచార్య శ్రీ కోటి కళింగ రాజు శిక్షణ అందించారు. శనివారం ఉదయం రాత్రి ముగిం పు సందర్భంగా గురుపూజోత్సవం ఘనంగా ని ర్వహించారు. అంతక ముందు జూలపల్లి, అబ్బా పూర్ పురవీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించి ఆరోగ్య మహాభాగ్యమనే విషయాన్నీ ప్రజలకు వివరించారు. యోగ అభ్యాసకులు గురువును సన్మానించి దక్షిణ సమర్పించారు. ఈ సందర్భం గా గురూజీ శ్రీకోటి కళింగ రాజు మాట్లాడుతూ యోగా సాధకులు తాము పొందిన యోగా శిక్ష ణను నిత్య జీవితంలో ఆచరించి భావి జీవితానికి బంగారు బాటలు వేసుకోవాలన్నారు. ప్రస్తుత ఆధునిక ఉరుకులు పరుగుల జీవితంలో ప్రతీ వ్యక్తి మానసిక ప్రశాంతతో గడిపేందుకు అష్టాంగ యోగా సాధన ఎంతగానో ఉపయోగపడుతుంద న్నారు. జ్ఞానంతో కూడిన ఆరోగ్య ప్రయోజనా లున్న అమృత ఆహారాన్ని తీసుకుని ఉత్తమ కర్మలను చేసి మోక్షం పొందాలని సూచించారు. గురువు ఆశీర్వాదం తీసుకొని ముగింపు సంద ర్భంగా 26 రకాల ప్రసాదాలు, నైవేద్యాలు స్వీ కరించారు. ఫిబ్రవరి 22న నాలుగవ అభ్యసన శిబిరం మొదలవుతుందని, ప్రజలందరూ విని యోగించుకొని ఆరోగ్యంగా చింత లేకుండా ఉండాలని కోరారు.

ఈ కార్యక్రమంలో యోగా సాధన శిబిరం నిర్వాహకులు అమరగాని మ మత-ప్రదీప్ కుమార్, ఎలిగేటి శ్రీనివాస్, కనపర్తి రాజేందర్, అబ్బాపూర్ సర్పంచ్ దండే వెంకటేశం, శ్రీకర్, కచ్చు కొమురయ్య, పసునూటి శ్రీనివాస్, కొప్పుల మహేష్, పెద్దోళ్ల ఐలయ్య, దేవసాని శ్రీనివాస్, నగునూరి సురేష్, ముత్యాల వేణు, వొళ్ళజి శ్రీనివాస్ భారీ సంఖ్యలో యోగా సాధకు లు పాల్గొన్నారు.

### సీఎండీని కలిసిన

## గుర్తింపు సంఘం నాయకులు



**మంచిర్యాల, ఫిబ్రవరి 14(నినాదం):** రాష్ట్రంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణికి ప్రభుత్వం సీఎండీ సీనియర్ ఐఏఎస్ అయిన జ్యోతి బుద్ధ ప్రకాష్ ఇటీవల నియమించింది. శనివారం హైదరాబాదులోని సింగరేణి భవన్లో ఆయన్ని మర్యాదపూర్వకంగా గుర్తింపు సంఘం నాయకులు కలిశారు. మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి సీతారామయ్య, అధ్యక్షులు, కొరిమి రాజ్ కుమార్ జనరల్ సెక్రెటరీ, డిప్యూటీ జనరల్ సెక్రటరీలు కే వీరభద్రయ్య, వైవి రావు, ముస్కే సమ్మయ్య మరియు మడ్డి ఎల్లయ్యలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌తో బంగారు భవిష్యత్తు


### -అక్కూరి సుబ్బయ్య




**మంచిర్యాల ఫిబ్రవరి 14 (నినాదం):** రానున్న రోజుల్లో తెలంగాణ లో బీఆర్ఎస్ ప్రభుత్వం రానుందని, భారాసతో బంగారు భవిష్యత్తు ఉంటుందని నస్పూర్ పట్టణ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య పేర్కొన్నారు. శనివారం నస్పూర్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గెలుపు, ఓటములతో సంబంధం లేకుండా ప్రజాసేవలో భారత రాష్ట్ర సమితి పార్టీ పనిచేస్తుందని పేర్కొన్నారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు విశ్వాసంతో ఓటు వేసి ఆదరించిన నస్పూర్ పట్టణ ఓటరులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు.గెలుపొందిన కార్పొరేటర్లకు అభినందనలు తెలిపారు. ప్రజల ఆశీస్సులతో బాధ్యతలు స్వీకరించిన కార్పొరేటర్లు ప్రజా సేవలో ఆదర్శంగా నిలిచి, పట్టణ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, భారాస నాయకులు మెరుగు పవన్, బండి రమేష్,వంగ తిరుపతి, తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

### మంథనిలో శివరాత్రికి

## ముస్తాబైన శివాలయాలు



**మంథని టౌన్ ఫిబ్రవరి 14 (నినాదం):** మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా మంథని పట్టణంలోని శివాలయాలు విద్యుత్ దీపాలంకర ణలతో శోభాయమానంగా ముస్తాబయ్యాయి.. మంత్రపురిగా, వేద గడ్డగా ప్రసిద్ధిగాంచిన మంథని పట్టణంలో ఎంతో విశిష్టత కలిగిన 5 శివాలయాలు ఉండడం విశేషం. గోదావరి నది తీరంలో గల శ్రీ గౌతమేశ్వరాలయం, తమ్మి చెరువు కట్ట వీధిలో గల శ్రీ ఓంకారేశ్వర, శ్రీ బిక్షేశ్వర ఆలయాలు, రావుల చెరువు కట్ట వీధిలో గల శ్రీ శిలేశ్వర సిద్దేశ్వర ఆలయాలు ఎంతో ప్రసిద్ధిగాంచాయి. ఈ ఆలయాల్లో ప్రతినిత్యం నిత్యాభిషేకాలు జరుగుతుంటాయి. ఆదివారం శివరాత్రి రోజున ఈ ఆలయాల్లో శివపార్వతుల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. భక్తులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమాల్లో పాల్గొని శివనామస్మరణతో శివరాత్రి రోజున తన్మయు లవుతారు.అలాగే శ్రీ సురాబాండేశ్వరాలయం, శ్రీ రామలింగేశ్వర ఆలయం మంథనిలో ఎంతో ప్రాముఖ్యతను సంచరించు కున్నాయి. అర్ధరాత్రి 12 గంటలకు ఈ ఆలయాల్లో శివలింగంపై "నీశీధళము" సమర్పించడానికి భక్తులు ఎంతో ఆరాటపడుతుంటారు. దక్షిణ భారతదేశంలో పశ్చిమ ముఖంగా స్వయంభుగా వెలసిన ఏకైక దేవాలయంగా శ్రీ బిక్షేశ్వర స్వామి దేవాలయం ఎంతో ప్రసిద్ధిగాంచింది. బోడగుడిగా పిలవబడే ఈ యొక్క ఆలయం యొక్క శిఖరాన్ని కీర్తిశేషులు మహావాది విస్సన్న కట్టించారు. అలాగే శ్రీ శిలేశ్వర సిద్దేశ్వర ఆలయాన్ని లోకే పెద్ద రామన్న మనుమలు లోకే మనోహర్, లోకే శరత్ వారి కుటుంబ సభ్యులు ఎంతో ముస్తాబు చేశారు.

## మూడు పార్టీలు ఏకమైన బిజెపి ఎదుగుదలను ఆపలేకపోయారు

### -ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**నిర్మల్ ప్రతినిధి, ఫిబ్రవరి 14.( నినాదం):** మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కృత్రిమ విజయాన్ని సాధించిందని, నైతిక విజయం బీజేపీదేనని బిజేఎల్పి నేత ఎమ్మెల్యే ఏలేటీ మహేశ్వర్ రెడ్డి అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా బిజెపి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించిన నిర్మల్ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.గత మున్సి పల్ ఎన్నికల్లో 1 సీటు తో ప్రారం భమైన భారతీయ జనతా పార్టీ ఈ ఎన్నికల్లో 13 సీట్లు కైవసం చేసు కుందన్నారు. రాబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.మూడు పార్టీలు ఒక్కటై మేక పోతూ గాంభీర్యం ప్రదర్శించిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బిఆర్ ఎస్, ఎంఐఎం మూడు పార్టీలు కలిసి ఎన్నికల్లో పోటీ చేసి 27 వేల ఓట్లు సాధిస్తే,కేవలం బిజె పి 20 వేల 335 ఓట్లు సాధించిం దన్నా రు. మైనార్టీ ఓటు బ్యాంకుతోనే కాంగ్రెస్ పార్టీ గెలుపొందిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, ము త్యం రెడ్డి, శనిగరపు చిన్నయ్య, నారాయణ రెడ్డి, కూన శివకుమార్, సాధాం అరవింద్ నూత నంగా ఎన్నికైన కౌన్సిలర్ల పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై బీజేపీ నిత్యం పోరాటం



**మంచిర్యాల, ఫిబ్రవరి 14(నినాదం):** ప్రజా సమస్యలపై బీజేపీ నిత్యం అందుబాటులో ఉండి పోరాటం చేస్తామని రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో మంచిర్యాల కార్పొరేషన్ లో విజయం సాధించిన 57 వ డివిజన్ కార్పొరేటర్ గాజుల ముఖేష్ గౌడ్ ని సన్మానించి మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ ఫ్లోర్ లీడర్ గా ఎన్నుకున్నట్టు పేర్కొన్నారు. అంతేగాక 58వ డివిజన్ కార్పొరేటర్ గా ఎన్నికైన బొట్ల అనిత , ,5 వ డివిజన్ కార్పొరేటర్ తోటపల్లి రాజేశ్వరి గారిని, 6 వ డివిజన్ కార్పొరేటర్ వనపర్తి కేత - రాకేష్ ని, లక్షెట్టిపేట మున్సిపాలిటీ 1 వ వార్డు కౌన్సిలర్ బుద్దే సిద్ధార్థ, చెన్నూర్ మున్సిపాలిటీ 18 వ వార్డు కౌన్సిలర్ గర్రెపల్లి శాంత రాణి మరియు 18 వ వార్డు కౌన్సిలర్ ఏతం శివకృష్ణ బీజేపీ మంచిర్యాల జిల్లా కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. అభినందనలు తెలిపి నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజా సమస్యలపై కౌన్సిల్ లో గళం విప్పి ప్రజల సమస్యల పరిష్కారం మరియు పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బొటానికల్ గార్డెన్‌ను సందర్శించిన డిగ్రీ కళాశాల విద్యార్థులు

### -జీవ వైవిధ్యం, ఔషధ మొక్కల గురించి తెలుసుకున్న విద్యార్థులు




**కాగజ్ నగర్ ఫిబ్రవరి 14 నినాదం:** విద్యార్థులకు తరగతి గది బోధనతో పాటు క్షేత్ర పర్యటనలు ఎంతో అవసరమని, వీటి ద్వారానే ఆయా అంశాలపై పూర్తిస్థాయి అవగాహన కలుగుతుందని కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె. శ్రీదేవి అన్నారు. శుక్రవారం కళాశాల వృక్ష మరియు జంతు శాస్త్ర విభాగాలకు చెందిన విద్యార్థులు మహారాష్ట్రలోని విసాపూర్‌లో గల బొటానికల్ గార్డెన ్ను సందర్శిం చారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గార్డెన్‌లోని వివిధ సైన్స్ పరికరాల పనితీరును విద్యార్థులకు వివరించారు అనంత రం వృక్ష శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ వి. దేవేందర్ రెడ్డి వివిధ రకాల ఔషధ మరియు ఆర్థిక ప్రాముఖ్యత కలిగిన మొక్కల విశిష్టతను తెలియ జేశారు. జంతుశాస్త్ర అధ్యాపకులు బి. వెంకటేశం అక్కడి జీవ వైవిధ్యం గురించి వివరించారుకేవలం సైన్స్ అంశాలే కాకుండా, మహారాష్ట్రలోని చారిత్రక, సాంస్కృతిక నిర్మాణాలు వారసత్వ సంపద గురించి తెలుగు, హిందీ విభాగాధిపతులు డా. డి. లక్ష్మీనరసింహం, డి. జనార్ధన్ విద్యా ర్థులకు అవగాహన కల్పించారు. ఈ పర్యటన విద్యార్థులకు విజ్ఞానదాయ కంగా సాగింది.అధ్యాపకులు డా. ఇ శారద బి. వెంకటేశం, మల్లిఖార్జున్, నర్సింగరావు తదితరులు పాల్గొ న్నారు.

# నెగ్గిన నమ్మకం... తగ్గని ప్రజాబలం



ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే నాయకుడిగా గుర్తింపు పొందిన దుప్పల్లి నారా యణ నాయకత్వానికి ప్రజలు మరోసారి మద్దతు తెలిపారు. ఆయన సతీమణి దుప్పల్లి నిర్మలమ్మ 17వ వార్డు నుండి భారతీయ జనతా పార్టీ (బిజెపి) అభ్యర్థిగా పోటీ చేసి 200 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. ఈ విజయం వార్డు అభివృద్ధికి కొత్త దిశగా నిలుస్తుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. వనపర్తి పట్టణంలోని 17వ వార్డు ఎన్నికల్లో నిర్మలమ్మకు 561 ఓట్లు లభించగా, ప్రత్యర్థి భారత్ రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) అభ్యర్థి మాధవరావుపల్లి బాలరాజుకు 361 ఓట్లు వచ్చాయి. ప్రజల మద్దతు, పార్టీ బలం, సమన్వయంతో నిర్వహించిన ప్రచారం ఈ విజయానికి ప్రధాన కారణాలుగా నిలిచాయి.

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 14 (నినాదం):** జిల్లా అధ్య క్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత దుప్పల్లి నారా యణ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ మండలాల వారీగా నాయకత్వాన్ని సమన్వ యం చేశారు. గ్రామ పంచాయతీ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు పార్టీ విస్తరణకు కృషి చేసి, బిజెపిని ప్రజలకు చేరువ చేశారు. ఎన్నికల ప్రచారంలో ప్రజల సమ స్యలను నేరుగా తెలుసు కుంటూ, అన్ని వర్గాల మద్దతును కూడగట్టడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ప్రచార సమయంలో నిర్మలమ్మ ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసు కుని పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలతో సన్నిహి తంగా ఉండటం, అందరితో కలు పుగోలుగా వ్యవహరిం చడం ఆమెకు విశేష ఆదరణ తెచ్చిపెట్టిం ది. ప్రజల ఆశీర్వాదంతో సాధించిన ఈ విజయం వార్డు అభివృద్ధికి బాటలు వేస్తుందని స్థానికులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

**"ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటా"**
**కౌన్సిలర్ దుప్పల్లి నిర్మలమ్మ**

17వ వార్డు ప్రజలు చూపిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలుపుతూ, వార్డు అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని నిర్మలమ్మ తెలిపారు. వార్డులో ఉన్న సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరిస్తానని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఆమె హామీ ఇచ్చారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తానన్నారు.

**"పార్టీ బలోపేతంతో పాటు వార్డు అభివృద్ధికి కట్టుబడి ఉంటా"**
**బిజెపి జిల్లా అధ్యక్షుడు దుప్పల్లి నారాయణ**

జిల్లాలో పార్టీ అభివృద్ధితో పాటు 17వ వార్డును ఆదర్శవంతమైన వార్డుగా తీర్చిదిద్దడం తన లక్ష్యమని దుప్పల్లి నారాయణ తెలిపారు. ప్రజలు ఇచ్చిన మద్దతుకు కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి పనిచేస్తానని చెప్పారు. ప్రజల విశ్వాసమే తమకు మరింత బాధ్యతను పెంచిందని ఆయన పేర్కొన్నారు.

# పరువు తీసిన కండువా..?

## పార్టీ పాయే.. పదవి పాయె.!
## డిపాజిట్ కోల్పోయిన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్



**జగిత్యాల ప్రతినిధి ఫిబ్రవరి 14 (నినాదం) :** రాష్ట్రవ్యాప్తంగా ప్రకం పనలు పుట్టిస్తున్న జగిత్యాల మున్సి పల్ ఎన్నికల ఫలితాలు కొంత మంది సీనియర్ నాయ కులకు రాజకీయ భవి ష్యత్తు లేకుండా చేశాయి. రాయికల్ మున్సిపాలిటీలో మొదటి నుంచి టిఆర్ఎస్ సీని యర్ నాయ కు డిగా మున్సి పల్ చైర్ పర్సన్ గా పదవి బాధ్యతలు నిర్వహించిన మోర హనుమాండ్లు వార్డు సభ్యునిగా డిపాజిట్ కోల్పో యారు. కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని మున్సిపల్ ఎన్ని కల్లో చైర్ పర్సన్ పదవికి ఆశపడి తన వార్డులో కౌన్సిలర్ గా పోటీ చేశారు. తనది కాని పార్టీ కండువాతో ఎన్నికల్లో గెలవాలని ఒక ఎత్తువేశారు. ఫిరాయింపు ఎమ్మెల్యే బల వంతంగా బీఫామ్ ఇచ్చి పోటీలో నిలబెట్టడం తో ఇబ్బం దుల్లో పడ్డారు.. 7వ వార్డు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. వార్డులో మొత్తం 760 ఓట్లు ఉండగా 756 ఓట్లు పోలయ్యాయి. బిజెపి అభ్యర్థికి 565 ఓట్లు రాగా కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన మోరా అనుమండ్లకు 109 ఓట్లు పోలయ్యాయి. మున్సిపల్ చైర్ పర్సన్ స్థాయి నాయకుడు వార్డు ఎన్నికలో డిపాజిట్ కోల్పోవడం నిజంగా విచారకరమే. ఈ సంఘటన ఆయన రాజకీయ జీవితానికి గొడ్డలి పెట్టని రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తుంది . పరాయి పాపపు ఆలోచనలకు వెనుక ముందు చూడకుండా మనం అమలు చేస్తే ఫలితం ఇలానే ఉంటుందినే ప్రచారం సాగుతుంది . వార్డు సభ్యుల ఎన్నికలో డిపాజిట్ కోల్పోయిన రాజకీయ నాయకుడికి రాజకీయ పార్టీలు ప్రాధాన్యత ఇవ్వడం కష్టమే. సొంత పార్టీ బిఆర్ఎస్ నుంచి ఓడిపోయిన నైతికత సింపతి ఉండేది.తనది గాని పార్టీ నుంచి ఎమ్మెల్యే మాటలు నమ్ముకొని బరిలో దిగితే పరువు పోయిందనే ప్రచారం జరుగుతుంది.

## శిరస్సువంచి నమస్కరిస్తున్నా ఇచ్చిన హామీలు తప్పక నెరవేరుస్తా

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**ధర్మపురి, ఫిబ్రవరి 14 (నినాదం):** ధర్మపురి పట్టణ రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంతో రాజకీయ వాతా వరణం ఒక్కసారిగా మారిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రజాపాలనపై నమ్మకం తోనే తెలంగాణ ప్రజలు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఘన విజయం అందించారని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారం ధర్మపురి లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ప్రజలు గెలిపించడం సంతోషంగా ఉందన్నారు. ఓటర్ల ఇచ్చిన తీర్పుతో ప్రభుత్వంపై మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. ధర్మపురి ప్రజ లు మున్సిపల్ ఎన్నికల్లో 15 స్థానాలకు 15 స్థానాలు కాంగ్రెస్ కు పట్టం కట్టడం ఆనందంగా ఉందని నాపై నమ్మకం విశ్వాసంతో గెలుపు కోసం కృషి చేసిన ధర్మపురి ప్రజలకి శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని మంత్రి అన్నారు. పట్టణ నియోజకవర్గ ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని మంత్రి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు..ధర్మపురి మున్సిపల్ పరిధిలోని 15 వార్డుల్లోనూ భారత జాతీయ కాంగ్రెస్ మద్దతు ఉన్న అభ్యర్థులు విజయం సాధించడంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొందని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన మద్దతుతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లామని తెలిపారు.గ్రామ పంచాయతీ ఎన్నికల తర్వాత మున్సిపల్ ఎన్నికల్లో కూడా ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడంతో తనపై రాష్ట్ర ప్రభుత్వం పై మరింత బాధ్యత పెరిగిం దని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటామని మంత్రి స్పష్టం చేశారు.పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, సంక్షేమ పథకాల అమలుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని ధర్మపురి అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని మంత్రి స్పష్టం చేశారు.

ఆలయ అభివృద్ధి ఇంకా ఆగమేఘాలపైనే

ఆనకట్ట పనులు నిలిచిపోయి భక్తులకు ఇబ్బందులు

అన్నదానం,కనీస సదుపాయాలు లేక భక్తుల ఆవేదన

కోట్ల నిధులు ప్రకటించినా జాడలేని పనులు



# హామీలకు ఏండ్లు... సమస్యల్లో ఏడుపాయలు



**మెదక్, ఫిబ్రవరి 14 (నినాదం):** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్నా, ఏడుపాయల వనదుర్గమ్మ దేవస్థానం అభివృద్ధి మాత్రం మాటలకే పరిమితమైందని భక్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ఆశలతో ఎదురు చూసిన అభివృద్ధి పనులు ఇప్పటికీ ప్రారంభం కాకపోవడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. 2024 డిసెంబర్ 25న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఆలయాన్ని సందర్శించిన సందర్భంగా ఈ ప్రాంత అభివృద్ధికి భారీ నిధులు ప్రకటిస్తారని భక్తులు ఆశించారు. అయితే ఆ సందర్శన తర్వాత కూడా ఎలాంటి స్పష్టమైన హామీ లేకపోవడం, అభివృద్ధి కార్యాచరణ ప్రకటించకపోవడం తీవ్ర నిరాశకు గురిచేసిందని స్థానికులు చెబుతున్నారు.

**నిలిచిన ఆనకట్ట పనులు... అభివృద్ధికి భక్తులే దాతలు**

ఏడుపాయల వద్ద ఆనకట్ట పెంపు పనులు సంవత్సరాలుగా పెండింగ్‌లోనే ఉన్నాయి. ఈ పనులు పూర్తికాకపోవడంతో జాతర సమయాల్లో నీటి ప్రవాహం, రాకపోకలు భక్తులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. భద్రతా చర్యలు సైతం తగినంతగా లేవని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అన్నదానం, వసతులు లేక భక్తుల అవస్థలు ప్రతిరోజూ వేలాది మంది భక్తులు వచ్చే ఈ ప్రముఖ క్షేత్రంలో ఇప్పటికీ శాశ్వత అన్నదాన భవనం లేదు. ప్రసాద విక్రయ కేంద్రాలు, వాహన పూజ షెడ్లు, అద్దె గదులు వంటి మౌలిక సదుపాయాలు సైతం ప్రభుత్వ ఆధ్వర్యంలో కాకుండా దాతల సహకారంతోనే కొనసాగుతున్నాయి. దేవాదాయ శాఖ శాశ్వత అభివృద్ధి పనులపై నిర్లక్ష్యం చూపుతోందని భక్తులు విమర్శిస్తున్నారు.

**రూ. 35 కోట్ల రహదారి ప్రకటనకే పరిమితం....**

ఇటీవల ఈ ప్రాంతానికి రహదారి నిర్మాణం కోసం ప్రభుత్వం రూ. 35 కోట్లు మంజూరు చేసినట్లు ప్రకటించినా, పనులు మాత్రం ఇప్పటికీ ప్రారంభం కాలేదు. ప్రకటనలకే పరిమితమవుతున్న అభివృద్ధి చర్యలపై భక్తులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

**ఎదురు చూపులుగా మిగిలిన ప్రజాప్రతినిధులపై ఆశలు**

ఈ ప్రాంత అభివృద్ధికి రోహిత్ రావు, అలాగే రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు మైనంపల్లి హనుమంతరావు ప్రభుత్వ సహకారంతో నిధులు తెచ్చి పనులు వేగవంతం చేస్తారని భక్తులు ఆశిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఏడుపాయలను పూర్తి స్థాయి ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. నాటి హామీలు నేటికీ నెరవేరకపోవడంతో... ఏడుపాయల అభివృద్ధి ఎప్పుడో అనే ప్రశ్న భక్తుల్లో మళ్లీ మళ్లీ వినిపిస్తోంది.



NINADAM CINEMA

## రోషన్ హీరోగా ఏమో ఏమో ఇది మూవీ




ఛాంపియన్ హీరో రోషన్ మేక టాలెంటెడ్ డైరెక్టర్ శైలేష్ కొలను కాంబినేషన్‌లో రూపొందుతున్న సరికొత్త చిత్రానికి 'ఏమో ఏమో ఇది' అనే క్లాసిక్ టైటిల్‌ను ఖరారు చేశారు మేకర్స్. వాలెంటైన్స్ డే సందర్భంగా శనివారం ఈ సినిమా టైటిల్‌తో పాటు 'ద ఫస్ట్ బ్రీజ్' పేరుతో ఒక చిన్న గ్లింప్స్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఇప్పటివరకు 'హిట్' సిరీస్, 'సైంధవ్' వంటి ఇంటెన్స్ క్రైమ్ థ్రిల్లర్లతో మెప్పించిన శైలేష్ కొలను, ఈసారి పూర్తి భిన్నంగా రొమాంటిక్ కామెడీ జానర్‌ను ఎంచుకోవడం విశేషం. ఈ గ్లింప్స్‌లో హీరో రోషన్ (అభయ్) తన తల్లితో అమ్మాయిల గురించి, నేటి తరం రిలేషన్ షిప్స్ గురించి చేసే కామెడీ సంభాషణలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ఈ సినిమాలో రోషన్ సరసన 'కన్నప్ప' ఫేమ్ ప్రీతి ముకుందన్ (అపూర్వ పాత్రలో) కథానాయికగా నటిస్తోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'ఖుషి', 'హాయ్ నాన్న' వంటి చిత్రాలకు అద్భుతమైన మ్యూజిక్ అందించిన హేషామ్ అబ్దుల్ వహాబ్ ఈ సినిమాకు సంగీతం సమకూరుస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని 2026 దసరా కానుకగా థియేటర్లలోకి తీసుకురావాలని నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు.

## అట్లీ-అల్లు అర్జున్ మూవీ

**సినిమా షూటింగ్ డిలేపై అల్లు అసహనం**





ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తమిళ స్టార్ డైరెక్టర్ అట్లీ కుమార్ తో చేస్తున్న భారీ పాన్ ఇండియా సినిమా గురించి ఇండస్ట్రీలో ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. దాదాపు రూ.800 కోట్ల భారీ బడ్జెతో హాలీవుడ్ రేంజ్‌లో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. విజువల్ వండర్‌గా, హైఎండ్ గ్రాఫిక్స్‌తో ఈ సినిమాను తీర్చిదిద్దుతున్నట్లు సమాచారం. అందుకే ఈ సినిమాకు సంబంధించిన చిన్న న్యూస్ అయినా సోషల్ మీడియాలో క్షణాల్లో వైరల్ అవుతోంది. ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం, ఈ సినిమా విడుదల తర్వాత ఇండియన్ సినిమా మేకింగ్ స్టైల్‌లో కొత్త ట్రెండ్ సెట్ అవుతుందని భావిస్తున్నారు. లార్జ్ స్కేల్ ప్రాజెక్ట్స్‌కు ఈ సినిమా ఫౌండేషన్‌గా మారే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు చెబుతున్నారు. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా కొనసాగుతుందనే వార్తలు వినిపిస్తున్నప్పటికీ, తాజాగా ఈ ప్రాజెక్ట్‌పై మరో టాక్ ఇండస్ట్రీలో చక్కర్లు కొడుతోంది. అదేంటంటే? సినిమా షూటింగ్ అనుకున్న దానికంటే నెమ్మదిగా సాగుతుండటంతో అల్లు అర్జున్ అసంతృప్తిగా ఉన్నాడని గాసిప్స్ వినిపిస్తున్నాయి. చేసిన రిలీజ్ డేట్‌కు సినిమా పూర్తి అవుతుందా లేదా అన్న ఆందోళన కూడా బన్నీకి ఉన్నట్లు టాక్.

## ఘట్టమనేని మరో వారసుడు జయకృష్ణ ఎంట్రీ




**శ్రీనివాస మంగాపురం మూవీ పోస్టర్ విడుదల**

వాలంటైన్స్ డే సందర్భంగా తెలుగు సినీ ప్రియులకు ఒక క్రేజీ అప్‌డేట్ వచ్చింది. సూపర్ స్టార్ కృష్ణ మనవడు, రమేష్ బాబు కుమారుడు జయకృష్ణ ఘట్టమనేని హీరోగా పరిచయమవుతున్న చిత్రం 'శ్రీనివాస మంగాపురం'. ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ మరియు టైటిల్ పోస్టర్‌ను చిత్ర బృందం నేడు విడుదల చేసింది. విడుదలైన పోస్టర్‌లో 'ఏ భాషలో చెప్పాలి నా ప్రేమని, వెయ్యేళ్ళ నా ఈ ఎడబాటుని' అంటూ కథానాయకుడు శ్రీను మంగతో చెప్పిన డైలాగ్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఘట్టమనేని కుటుంబం నుంచి మరో వారసుడు ఈ సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెడుతుండడంతో మూవీపై భారీ అంచనాలు నెలకొన్నాయి. బాలీవుడ్ సీనియర్ నటి రవీనా టాండన్ కుమార్తె రాషా తడాని ఈ చిత్రంతో హీరోయిన్‌గా తెలుగు ప్రేక్షకులకు పరిచయం కాబోతుంది. ఇక ఈ సినిమాకు ఆర్ ఎక్స్ 100, మంగళవారం చిత్రాల దర్శకుడు అజయ్ భూపతి దర్శకత్వం వహిస్తున్నాడు. వైజయంతీ మూవీస్, స్వప్న సినిమా మరియు ఆనంది ఆర్ట్స్ క్రియేషన్స్ వంటి ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు.

# ఏప్రిల్ 1న పెళ్లి నిజమే

**ర్యూమర్స్‌పై చమత్కరించిన మృణాళ్ ఠాకూర్**



సినీ ఇండస్ట్రీలో రూమర్స్ అనేవి కొత్త విషయం కాదు. ఇద్దరు నటీనటులు కలిసి ఒక ఈవెంట్‌లో కనిపించినా, సోషల్ మీడియాలో వారిద్దరి మధ్య ఏదో సంబంధం ఉందనే వార్తలు చక్కర్లు కొడుతుంటాయి. ఇదే పరిస్థితి ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ మరియు బాలీవుడ్ హీరోయిన్ మృణాల్ ఠాకూర్ విషయంలో కూడా కనిపిస్తోంది. గత కొద్ది రోజులుగా వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారన్న ప్రచారం సోషల్ మీడియా నుంచి మెయిన్ స్ట్రీమ్ మీడియా వరకూ హాట్ టాపిక్‌గా మారింది. ఈ రూమర్స్‌కు అసలు కారణం ఒక పార్టీ. ఓ ప్రైవేట్ ఈవెంట్‌లో ధనుష్, మృణాల్ ఇద్దరూ కలిసి కనిపించడంతో మొదట సోషల్ మీడియాలో చర్చ మొదలైంది. దానికి తోడు మృణాల్ నటించిన ఓ సినిమా ఈవెంట్‌కు ధనుష్ హాజరుకావడం ఈ అనుమానాలకు మరింత బలం చేకూర్చింది. అప్పటి నుంచి వీరిద్దరూ రిలేషన్‌లో ఉన్నారని, త్వరలో పెళ్లి చేసుకోబోతున్నారనే వార్తలు వరుసగా వినిపించాయి. మృణాల్ గతంలో 'మేము కేవలం మంచి స్నేహితులమే' అని చెప్పినా కూడా ఈ ప్రచారానికి బ్రేక్ పడలేదు. కొందరు అయితే మరో అడుగు ముందుకేసి వాలెంటైన్స్ డే రోజున అంటే ఫిబ్రవరి 14న వీరిద్దరూ పెళ్లి చేసుకోబోతున్నారని కథనాలు సృష్టించారు. ఇటీవల తన హిందీ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న మృణాల్ ఠాకూర్‌ను ఈ విషయంపై ప్రశ్నించారు. ఫిబ్రవరి 14న ధనుష్‌తో పెళ్లి చేసుకుంటున్నారా?' అని అడగగా మృణాల్ నవ్వుతూ వ్యంగ్యంగా సమాధానం ఇచ్చింది. ఫిబ్రవరి 14 కాదు ఏప్రిల్ 1న చేసుకుంటానేమో. ఎందుకంటే అది ఏప్రిల్ ఫూల్స్ డే కదా!' అంటూ చమత్కరించింది. ఈ వ్యాఖ్య సోషల్ మీడియాలో వెంటనే వైరల్ అయింది. అదే ఇంటర్వ్యూలో మృణాల్ మాట్లాడుతూ, 'ఈ రూమర్స్ ఎక్కడి నుంచి వచ్చాయో కూడా నాకు తెలియదు. కొందరు 'మృణాల్ పెళ్లి అధికారికంగా ఖరారు అయింది' అంటూ ప్రచారం చేస్తున్నారు. ఇది నిజంగా భయంకరంగా ఉంది' అని చెప్పింది. ఇలా క్లియర్ క్లారిటీ ద్వారా ధనుష్‌తో పెళ్లి వార్తలకు మృణాల్ పూర్తిగా చెక్ పెట్టినట్టే అయ్యింది.

ÔáPrinted, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 8333068787